PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక


శుక్రవారం 12-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 100 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాల్లో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


# 'మీ డబ్బు.. మీ హక్కు'

**అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి** | **ప్రధాని మోడీ మరోమారు పిలుపు**



అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు..

వివరాలు 2 లో..

# ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం

- తొలి విడతలో మొత్తం 189 మండలాలు
- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు
- గ్రామాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నామే ఓట్ల లెక్కింపు...ఫలితం ప్రకటన
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది.

వివరాలు 2 లో..

# తిరుమలలో దుపట్టా మోసం

- దర్యాప్తు ప్రారంభించిన ఎసిబి
- విరుద్ధంగా వ్యవహరించిన నాటి మండలి
- మండిపడ్డ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



2లో

# కాలేజీ భవనంపై నుంచి కిందపడ్డ విద్యార్థి

**తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు**



2లో

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ






- వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం
- వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు
- అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం
- తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం
- ధైర్యంతో కాదు...గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా
- చదువు రాకున్నా..చదువు విలువ తెలిసినోడిని

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు.

వివరాలు 2 లో..

# పల్లెలే దేశానికి వెన్నెముక

## అధికారుల పనితీరుతోనే గ్రామాల పటిష్టం



- ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నా
- ప్రతిభ ఆధారంగా పంచాయితీరాజ్ ఉద్యోగుల ప్రమోషన్లు
- ఆదాయవనరులు పెంచడంలోనూ ఉద్యోగులే కీలకం
- పంచాయితీరాజ్ ఉద్యోగుల సమావేశంలో డిప్యూటి సిఎం పవన్

అమరావతి,డిసెంబర్10: పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతలు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది.

వివరాలు 2 లో..

# సిఎం సహాయనిధి పంపిణీలో కొత్త రికార్డు

**రెండేళ్లలో రూ.1,685.79 కోట్ల సహాయం అందజేత**

తెలంగాణలో ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎప్పుడూ లేని స్థాయిలో వైద్య సహాయం అందింది. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 డిసెంబర్ 6 వరకు మొత్తం 3,76,373 మంది లబ్దిదారులకు రూ.1,685.79 కోట్ల సహాయం అందజేశారు. గతంలో 2014 నుంచి 2024 వరకు సంవత్సరానికి సగటున రూ.450 కోట్లు మాత్రమే సహాయ నిధి ద్వారా పంపిణీ కాగా, ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సగటున సంవత్సరానికి రూ.850 కోట్ల మేర నిధులు వెచ్చించడం గమనార్హం.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలకు రెండు విధాలుగా వైద్య సహాయం అందుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించే లెటర్ ఆఫ్ క్రెడిట్ విధానం ద్వారా 27,421 మంది లబ్దిదారులకు రూ.533.69 కోట్ల సహాయం అందింది.

# ఫ్రస్టేషన్‌లో కూకట్‌పలి ఎమ్మెల్యే మాధవరం

## అన్ని ఆరోపణలకు ఆధారాలతో సమాధానమిస్తా..

## మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



2లో

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫస్ట్రేషన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు.

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

మొదటి పేజీ తరువాయి

ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడు తున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు.

విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది.

## కాలేజీ భవనంపై నుంచి కిందపడ్డ విద్యార్థి

### తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు

మొదటి పేజీ తరువాయి

తిరుపతి,డిసెంబర్10: చంద్రగిరి మండలం అగరాల సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు కాలేజ్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. ఓ విద్యార్థి కాలేజ్ భవనంపై నుంచి వెనుక వైపున ఉన్న పైపుల సాయంతో కిందకు దిగేందుకు ప్రయత్నించాడు. అయితే పట్టుతప్పి సదరు విద్యార్థి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గుర్తించిన కాలేజీ యాజమాన్యం విద్యార్థిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పై నుంచి కింద పడటంతో విద్యార్థి చెవి, ముక్కు, నోటి నుంచి రక్తస్రావం ఎక్కువ కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.తిరుపతి అమరా ఆస్పత్రిలో విద్యార్థికి చికిత్స అందుతున్నట్లు సమాచారం. అయితే అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడ్డ విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న మహిధర్ రెడ్డిగా గుర్తించారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి మండలానికి చెందిన వ్యక్తిగా సమాచారం. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులకు కళాశాల సిబ్బంది సమాచారం అందించింది. వెంటనే వారు ఆస్పత్రికి చేరుకుని తమ బిడ్డ పరిస్థితి గురించి తెలిసి కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలిసిన వెంటనే చంద్రగిరి పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు విద్యార్థి భవనంపై నుంచి పైపులు పట్టుకుని కిందకు ఎందుకు దిగాల్సి వచ్చింది?... అసలు ఏం జరిగింది అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే కాలేజ్ విద్యార్థి ఒక్కసారిగా పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడటంతో తోటి విద్యార్థులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## ఫ్రస్టేషన్‌లో కూకట్‌పలి ఎమ్మెల్యే మాధవరం

మొదటి పేజీ తరువాయి

మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూల్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరఫున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు.

ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.

# పల్లెలే దేశానికి వెన్నెముక

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు.. తీసుకోకుంటే ఒప్పు అయిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. అయినా కూడా తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎంగా తన సొంత తెలివి తేటలు ఏమీ కూడా వాడడంలేదన్నారు. బలమైన అధికారులు తనతో ఉన్నారని.. రిఫామ్స్ తీసుకువచ్చి పనిచేశారని అన్నారు. గతంలో చాలా అంశాల్లో పారదర్శకత లేదని తన దృష్టికి తీసుకు వచ్చారని.. సమీక్షల సమయాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని.. తనకు ఉద్యోగులంటే ఎనలేని గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇంట్లో, ఆఫీసుల్లో ఉద్యోగులకు ఉండే సాధక బాధకాలపై తనకు అవగాహన ఉందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ఏమి చేయాలని ఆలోచన చేస్తే.. రిఫామ్స్ తేవాలని అధికారులు చెప్పారని అన్నారు. కష్టపడి పని చేసే వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యమని భావించి అమలు చేశామని డిప్యూటీ సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారు ఉద్యోగుల ఇబ్బందులను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. తాము ఉద్యోగుల ఇబ్బందులు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రెండు లక్షల మంది అవుట్ సోర్సింగ్‌లో ఉన్నారని.. వీరికి పదోన్నతలు ఎలా చేయాలనే అంశంపై మాట్లాడితే వెంకటకృష్ణ వెనెముకలాగా పనిచేశారని తెలిపారు. నేటికీ మన దగ్గర వ్యవస్థలు బలంగా ఉన్నాయంటే వెంకట కృష్ణ, శశిభూషణ్ లాంటి అధికారులు ఉండటమే కారణమని చెప్పారు. ఇదంతా ఒక్కరు చేసింది కాదని.. అందరూ సమిష్టిగా అధికారుల సమూహం పని చేయడం ద్వారానే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని.. క్లీన్ గవర్నెన్స్ కావాలని మాత్రమే అధికారులకు చెప్పానని తెలిపారు. తన తండ్రి తాలూకా అనుభవం తనకు పని చేసింది కాబట్టే.. సీనియారిటీ, క్యాపబులిటీ చూడాలని మాత్రమే చెప్పానన్నారు. బదిలీలు, పదోన్నతులపై అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సిఫార్సు లెటర్లు ఇచ్చారని.. అయితే వారు సిఫార్సు చేసిన అధికారికి అర్హత ఉంటేనే చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఈ విధానం అమలు కాలేదని.. ఈ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని పవన్ చెప్పారు. పూర్తి పార్శదర్శకంగా పదోన్నతలు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాలలో మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంపదను పెంచిన తర్వాత హక్కుల గురించి, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా.. అన్నీ ఒకేసారి చేయలేం అనేది గుర్తించాలని పవన్ అన్నారు. గ్రూప్ 1 ద్వారా ఎంపీడీఓలు, డీడీలుగా పదోన్నతిని చట్టబద్ధంగా అమలు చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు సహకారం వల్లే నేడు ఇంతమందికి పదోన్నతులు కల్పించకలిగామన్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును.. పంచాయతీ డెవలప్ మెంట్ ఆఫీసర్‌గా మార్చామని.. 73వ రాజ్యాంగ సూర్తితో గ్రామాలలో డీడీఓ కార్యాలయాలను ప్రారంభించా మన్నారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందితో పని చేసేలా చేశామని చెప్పారు. అన్ని స్థాయిల ఉద్యోగులు ఒకే చోట నుంచి పని చేసేలా సౌకర్యాలు కల్పించామన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేధింపులు రాకుండా చూడాలని సూచించారు. ఉద్యోగులపై దాడి జరిగితే మాత్రం క్షమించేది లేదని.. వారి రక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. అది ప్రజాప్రతినిధి అయినా, రాజకీయ నేత అయినా చర్యలు తీసుకుంటామని అన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అధికారిని దూషిస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉద్యోగులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పవన్ తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఉద్యోగులదే కీలక బాధ్యత అని.. మరింత విస్తృతంగా సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం తీసుకు వచ్చిన సంస్కరణలు నేడు ఆరంభం మాత్రమే అని.. ముందు ముందు చట్టబద్ధంగా మరిన్ని సంస్కరణలు చేస్తామని వెల్లడించారు. 'ప్రతి ఉద్యోగి నా శాఖల్లో నా కుటుంబ సభ్యుడే.. ప్రజలకు సేవలు చేయడం మీ వంతు.. మిమ్మల్ని మంచిగా చూడటం మా బాధ్యత. మీకు ప్రమోషన్లు వస్తే ఎంత ఆనందం చూపారో.. మీ వద్దకు వచ్చే పౌరుడు కూడా మీ సేవలు ద్వారా అంతే ఆనందం పొందాలి. తప్పు చేస్తే నాతో సహా ఎవరైనా శిక్షార్హులే అనేది అందరూ గుర్తుంచుకోండి. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించాలని కమిషనర్‌ను కోరుతున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం

మొదటి పేజీ తరువాయి



తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో ఆబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ-పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్స్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

## తిరుమలలో దుపట్టా మోసం

మొదటి పేజీ తరువాయి



తిరుమల దేవస్థానంలో రూ.54 కోట్ల నకిలీ పట్టు దుపట్టా మోసం బయటపడింది. ఈ విషయమై ఏసీబీ దర్యాప్తు ప్రారంభించింది. దీంతో త్వరలోనే మరిన్ని వివరాలు బయటపడనున్నాయి. అయితే, తాజాగా దీనిపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఓ జాతీయ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'ఏదైనా దేవస్థానంలోకి వెళితే.. మీకు కొంత దుష్ప్రవర్తన కనిపిస్తుంది. పరకామణి విషయంలోనూ చాలా మంది చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. టీటీడీలో ఎప్పటినుంచో కొంతమంది ఇష్టమెచ్చినట్లుగా చేశారు. ఈ మోసం ఇప్పుడు వెలుగులోకి రావడానికి ఏకైక కారణం.. మనకు బలమైన టీటీడీ బోర్డు, ప్రభుత్వం ఉండటమే. నేడు మనందరికీ ముఖ్యమంత్రి నుంచి మార్గదర్శకత్వం ఉంది. సరైన ప్రణాళికులతో ముందుకు సాగుతున్నాం. గతంలో మేము పుకార్లను మాత్రమే విన్నాం. ఇప్పుడు అక్కడ ఏం జరిగింది, ఏం చేశారో నిజాలు తెలుస్తున్నాయి. భారతదేశంలోని ఇతర మతాలతో పోలిస్తే.. ప్రభుత్వ చర్యలు, బహిరంగ ప్రకటనలకు సంబంధించి హిందువులను అవమానంగా చూస్తున్నారు. నేను గతంలో చెప్పినట్లుగా హిందువులను లక్ష్యంగా చేసుకుని నిలదీస్తున్నారు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ చెప్పారు.

## 'మీ డబ్బు.. మీ హక్కు'

మొదటి పేజీ తరువాయి

మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్'

కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్ లకెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రానికి విరాళం.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మండల కేంద్రంలోని చేర్యాల 11వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి ఆధ్వర్యంలో కీర్తిశేషులు అయినటువంటి ఎక్స్ మినిస్టర్ నిమ్మరాజిరెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు, కోడలు నిమ్మ అనిత శ్రీనివాస్ రెడ్డి మరియు వారి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి తన స్నేహితుడు శివాజీ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించడం అయినది ఇందులో భాగంగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు గాలి చల్లగా రావడానికి మూడు వేల రూపాయల విలువగల ఫ్యాన్ మరియు ఐదువేల రూపాయల విలువ కలిగినటువంటి పిల్లలు నేర్చుకోవడానికి ఇన్స్ట్రుమెంటర్, ప్రొఫెషనర్, షేప్సర్, అనిమల్స్, ట్రాన్స్పోర్టర్ మొదలగు ఆక్టివిటీస్ కు సంబంధించిన లెర్నింగ్ టూల్ ఫర్ కిడ్స్ డిజిటల్ మెటీరియల్ను విరాళంగా ఇవ్వడం అయినది. అంగన్వాడి సెంటర్ కు మొదటిసారిగా విచ్చేసిన నిమ్మ నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు చాలా బాగా యాక్టివిటీస్ నేర్చుకుంటున్నారని వీరిలో అభివృద్ధి కుంటు పడకుండా ఇంకా మెరుగు కావాలని డిజిటల్ లో కూడా వారికి యాక్టివిటీస్ నేర్పించాలని మళ్లీ మళ్లీ కూడా సెంటర్ ను సందర్శిస్తానని మాట్లాడటం జరిగింది. వారు సెంటర్ లోకి రాగానే పిల్లలు వారిని ఆహ్వానించడం మరియు వారికి నియమాలు చెప్పడం ద్వారా వారు చాలా చాలా సంతోషించడం జరిగింది.. నిమ్మ అనిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇలా పిల్లలకు చేయడం ద్వారా మాకు గొప్ప అనుభూతి పొందుతున్నామని అప్పుడప్పుడు అంగన్వాడి సెంటర్ కు విచ్చేసి పిల్లలతో మరియు తల్లులతో సరదాగా గడిపి వెళ్లడం ద్వారా చాలా సంతోషంగా ఉందని అనిత చెప్పడమైనది నిఖిల్ స్నేహితుడు శివాజీ కూడా పిల్లలతో సరదాగా గడపడం జరిగింది.. అంగన్వాడి టీచర్ తాటిపాముల కృష్ణవేణి మాట్లాడుతూ గత సంవత్సరం కూడా మా అంగన్వాడీ కేంద్రానికి పదివేల రూపాయల విలువగల మెటీరియల్ అడగగానే నిమ్మ అనిత శ్రీనివాస్ రెడ్డి ఇచ్చారని ఈ సంవత్సరం కూడా మేము అడగకుండానే మా అంగన్వాడీ



కేంద్రానికి విచ్చేసి ఫ్యాను మరియు డిజిటల్ మెటీరియల్ను బహుకరించినందుకు వారికి మా తరఫున మా అంగన్వాడీ కేంద్రం తల్లుల తరఫున ప్రత్యేకమైన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం అయినది.

# సమాజ సేవ,ప్రజలకు చేరువైన నాయకత్వం గ్రామ అభి వృద్ధిలో పారదర్శకత వంటి అంశాలపై విలువైన సూచనలు.



మేకార్తి దినపత్రిక బోథ్ డిసెంబర్ 11 ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి యువ నాయకుడు అచ్యుతానంద రెడ్డి ని కలిసి, సమాజ సేవ, ప్రజలకు చేరువైన నాయకత్వం, గ్రామాభివృద్ధిలో పారదర్శకత వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా శ్రీ వేణుగోపాల చారి మాట్లాడుతూ బోథ్ గ్రామ ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని జరుగుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ప్రజలతో మమేకం, స్థానిక సంస్థలతో సమన్వయం, అభివృద్ధిని కేంద్రబిందువుగా పెట్టుకుని పనిచేయడం బాధ్యతాయుత నాయకత్వానికి కీలక సూత్రాలు అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యువ నాయకుడు అచ్యుతానంద రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీ వేణుగోపాల చారి కి గౌరవప్రదంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా చారి అచ్యుతానంద రెడ్డి కి రాజకీయ ప్రయాణంలో నిజాయితీ, నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యత ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. అచ్యుతానంద రెడ్డి ఈ మార్గదర్శకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ బోథ్ గ్రామ ప్రజల అభివృద్ధి, గ్రామాభివృద్ధి పట్ల పారదర్శకత,మరియు సదా ప్రజాహిత దృక్పథంతో సేవ చేయడానికి తాను కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు.

# బీసీ ఉద్యమంలో సాయి ఈశ్వర్ చారి అమరుడు కావడం బాధాకరం.

– బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 11:

తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి అయితే , బిసి ఉద్యమంలో సాయి ఈశ్వర చారి తొలి అమరుడు కావడం బాధాకరమని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. బుధవారం రాత్రి గన్ పార్కు అమరవీరుల స్థూపం వద్ద జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, గుజ్జ కృష్ణ, మనీ మంజరి బీసీ సంఘాల నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శనతో సాయి ఈశ్వర చారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల కోసం ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర చారి మరణం బిసి ఉద్యమంలో చివరి మరణం కావాలన్నారు. బిసిలకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం వల్లే ఈ మరణం సంభవించిందన్నారు. సాయి ఈశ్వర చారి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాతో పాటు భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ,300 గజల స్థలం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రేజర్వేషన్లు కల్పిస్తేనే అమరుడు సాయి ఈశ్వర చారి ఆత్మ శాంతి చేకూరుతుందని అన్నారు. రిజర్వేషన్లు సాధించే వరకు బిసిలు సహనం కోల్పోకుండా బరిగీసి కొట్లాడలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల



వైఖరి కారణంగానే సాయి ఈశ్వర చారి బలిదానం చేసుకున్నారని ఆరోపించారు. సాయి ఈశ్వర చారి మృతితో రోడ్డున పడ్డ ఆయన కుటుంబానికి బిసి సమాజం అండగా ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ అంశంపై ఈనెల 14 15న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నామని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు మద్దతుగా కేంద్ర మంత్రులు ప్రతిపక్ష నాయకులను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వల్లబోజు నరసింహ చారి బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి ముగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

మేకార్తి దినపత్రిక నేరడిగొండ మండల్ తేది డిసెంబర్ .11 ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



నెరడిగొండ మండలంలోని సవర్గావ్ రోడ్డులో గల శివాలయంలో గత 5 రోజుల నుండి జరుగుతున్న శ్రీ రామ కోటి ఆఖరి రోజు సందర్భంగా నిర్వహించిన పూజలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక మార్గంలో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, గులాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలందరికీ ఉచితంగా కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఆధునిక వైద్యసేవలు

– మంత్రి దామోదర్ రాజనర్సింహా .

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా కేంద్రం లో ఉన్న బైపాస్ రోడ్డు లోని రెవిన్యూ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన డా . శ్యామ్ %జుబీ ఉ% జనరల్ హాస్పిటల్ ను ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను , ఆధునికంగా ఏర్పాటు చేసిన ఏక్విప్మెంట్ ను పరిశీలించారు . ఆసుపత్రిలో అందించే వైద్య సేవలను డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో విద్య , వైద్య రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు . రాష్ట్రము లో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలందరికీ ఉచితంగా కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఆధునిక వైద్యసేవలను అందిస్తున్నామన్నారు . సంగారెడ్డి జిల్లా కేంద్రం లో అన్ని సదుపాయాలతో ప్రైవేట్ రంగంలో %జుబీ% , జనరల్ వైద్యసేవలను ప్రజలకు అందించేందుకు ముందుకు వచ్చిన డా. శ్యామ్ ఆసుపత్రి నిర్వాహకులకు , డాక్టర్ లకు , నర్సింగ్ సిబ్బంది కి మంత్రి అభినందనలు తెలిపారు .

# సర్పంచ్ ఎలక్షన్స్.. తల్లిపై కూతురు విజయం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లిలో సర్పంచ్ ఎన్నికల్లో తల్లిపై కూతురు విజయం సాధించింది. తల్లికి బి ఆర్ఎస్ , కూతురుకు కాంగ్రెస్ పార్టీలు మద్దతు ఉండగా.. కూతురు సుమలత 91 ఓట్ల మెజార్టీతో తల్లిపై గెలుపొందింది.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి.

– జిల్లా ఎన్నికల అధికారి కే. హైమావతి.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ఈనెల 14వ తేదీన ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్నందున ఎన్నికల నిబంధనల మేరకు 2వ విడత ఎన్నికలు జరగనున్న అక్కన్నపేట్ భూంపల్లి, బెజ్జంకి, చిన్నకోడూర్, దుబ్బాక, మిరుదొడ్డి, నంగునూరు, నారాయణరావుపేట్, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ మరియు తొగుట మండలాలలోని గ్రామాలలో ఈనెల 12వ తేదీన సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారానికి అనుమతి ఉన్నదని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత మండలాల పరిధిలోని గ్రామాలలో ఈనెల 12వ తేదీన సాయంత్రం 5:00 గంటల తర్వాత ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్నికల నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎన్నికల నిబంధనల మేరకు 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న జిల్లాలోని 10 మండలాల గ్రామాల పరిధిలోగల మద్యం దుకాణాలను కూడా 12వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి 14వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్య వరకు మూసివేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో ఆదేశించారు.



# పరీక్షా కేంద్రాల వద్ద 163 BNSS-2023 సెక్షన్ అమలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 11సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ పరీక్ష – 2026, గాను మొత్తం 09 పరీక్షా కేంద్రాలలో జరగనున్నది , 1. దుబ్బాక వివేకానంద విద్యాలయం , 2. %ర%. మేరీ విద్యానికేతన్ – ప్రజ్ఞాపూర్, 3. %ర%. జోసెఫ్ గర్ల్స్ హైస్కూల్ వాసవి నగర్ , 4 . ప్రభుత్వ హైస్కూల్ సిద్దిపేట , 5. ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ , సిద్దిపేట చార్వదన్ స్ట్రీట్ 6. ప్రభుత్వ హైస్కూల్ మెదక్ రోడ్, సిద్దిపేట్., 7. గౌట్ న్యూ హై స్కూల్, కరీంనగర్ రోడ్ సిద్దిపేట్, 8. %బ్రా% ( బాయ్స్) హస్నాబాద్, 9. తెలంగాణ మోడల్ హై స్కూల్ చేర్యాల్ – పరీక్షా కేంద్రాల వద్ద 13-12-2025 ఉదయం 08:00 నుండి సాయంత్రం 04:00 వరకు సెక్షన్ 163 %దీబీరా% 2023 విధించనైనది., పరీక్ష సెంటర్ నుండి 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడ వద్దని సూచించడమైనది.

పై నిబంధనలు ఉల్లంఘించే ఏ వ్యక్తినైనా చట్టం ప్రకారం ప్రాసిక్యూట్ చేసి శిక్షార్హులుగా పరిగణించబడుతుందని ప్రజలకుతెలియజేయడమైనది.

# గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్న మంద బాల్ రెడ్డి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11 ప్రతినిధి

మంద బాల్ రెడ్డి అనే నేను మన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మీ అమూల్య మైన ఓటును ఫుట్ బాల్ గుర్తుపైన వేసి మీ అందరి ఆశీర్వాదం అందించగలరని నా మనవి గత 20 సంవత్సరాలుగా ఏ పదవి లేకున్నా మన గ్రామానికి ఎన్నో సేవలు అందించాను ప్రతి క్షణం ప్రజా క్షేత్రం లో ఉంటూ ప్రజా




సమస్యలపై పోరాడిన అర్హరాత్రి అపద వచ్చిన మీకు తోడుగా నిలిచిన ఇప్పుడు ప్రజా క్షేత్రంలో నాకు మీకు ఇంకా సేవ చేసే అవకాశం వచ్చింది కాబటి మీ అందరి ఆశీర్వాదం ఓటు రూపంలో వేసి నన్ను ఆశీర్వదించండి.మన గ్రామాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుత.నేను కేవలం ప్రజా సేవకోసమే ఈ ఎన్నికల్లో ముందుకు వచ్చాను గ్రామ అభివృద్ధి నా లక్ష్యం.ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేదం మన గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం

# చర్ల మండలంలో విస్తృత పర్యటన చేపట్టిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**– ఆసుపత్రి సేవలు ఎన్నికల ఏర్పాట్లు మహిళా యూనిట్ల పనితీరును పరిశీలించిన కలెక్టర్**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి బుధవారం చర్ల మండలంలో విస్తృత పర్యటన నిర్వహించారు. ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు మరియు గ్రామీణ మహిళా ఉత్పాదక యూనిట్ల పనితీరుపై సమగ్ర సమీక్ష చేస్తూ పలు కీలక సూచనలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా ముందుగా చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి వార్డు, ఎమర్జెన్సీ, గైనకాలజీ, పీడియాట్రిక్, లేబర్ రూమ్, ల్యాబ్, ఫార్మసీ, మొత్తం మౌలిక సదుపాయాలను సవివరంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, పరికరాల పనితీరు, పరిశుభ్రత, వైద్య సిబ్బంది హాజరు, రికార్డు లు పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కొన్ని చోట్ల ఉన్న చిన్నచిన్న లీకేజీలు, మరమ్మత్తులు, గుర్తించిన కలెక్టర్ తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, అభివృద్ధి పనులపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని వైద్య అధికారిని ఆదేశించారు. గర్భిణీలకు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించి సిబ్బందిని అభినందించారు.తరువాత కలెక్టర్ చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని ప్రతి కౌంటర్‌ను, పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న సామాగ్రి పంపిణీ విధానాన్ని, చెక్‌లిస్ట్ ప్రకారం జరుగుతున్న ప్రక్రియలను సవివరంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, సీల్‌లు, స్టాంపులు, ఫారమ్‌లు తదితర ఎన్నికల సామాగ్రి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయా అని తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది హాజరు, డబుల్-లాక్ సిస్టమ్‌ను పరిశీలించి ఎటువంటి భద్రతా లోపాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన సహకారం తక్షణమే అందించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, విశ్రాంతి గదులు, భోజన సదుపాయాలను కూడా పరిశీలించి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందితో కలిసి భోజనం చేశారు.తరువాత కలెక్టర్ సుబ్బంపేట గ్రామంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన మౌలిక వసతులు, వికలాంగులకు ఏర్పాటు చేసిన ర్యాంపులు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు, వెబ్‌కాస్టింగ్ కోసం అమర్చిన వీడియో కెమెరాల పనితీరును సమీక్షించారు. పోలింగ్ రోజున ఎటువంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు పూర్తి స్థాయిలో అమలులో ఉండాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ ఆర్.కొత్తగూడెంలోని శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లయబిలిటీ యూనిట్‌ను సందర్శించి మహిళలు తయారు చేస్తున్న ఇప్పపువ్వు లడ్డు, బర్ఫీ, చాక్లెట్, టీ పొడి, నల్లేరు పచ్చడి తదితర ఉత్పత్తులను పరిశీలించారు. ఇప్పపువ్వు సేకరణ విధానం, నాణ్యత, నిల్వ విధానాలు, మార్కెటింగ్



అవకాశాలపై సభ్యులతో చర్చించారు. ఇప్ప చెట్ల లెక్కింపు చేపట్టాలని సూచిస్తూ, పండ్లు నేలపై పడకుండా నెమ్మదిగా సేకరించేందుకు అవసరమైన నెట్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పపువ్వు ఎండబెట్టేందుకు సోలార్ డ్రైయర్లు అవసరం ఉందని సభ్యులు కోరగా, వాటి ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ సాయి వర్ధన్, డాక్టర్ కాంత్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రావణి, చర్ల ఎంపీడీవో, శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లైబిలిటీ యూనిట్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల ముఖచిత్రాన్ని మార్చింది మోదీ ప్రభుత్వమే

**– దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో కనీస వసతులు కరువు**

**– పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో సర్పంచుల బతుకులు ఆగమయ్యాయి**

**– గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం**

**– బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి**

**– బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11

దశాబ్దాలుగా దేశాన్ని,రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో కనీస మౌలిక వసతులు అందించలేని దుస్థితులు నెలకొన్నాయని, 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం పంచాయతీల పటిష్టత,గ్రామ స్వరాజ్యం కోసం ఎంతో కృషి చేసి గ్రామాల ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 55 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఏమి చేయలేదని విమర్శించారు. గ్రామాల్లోని మహిళల ఆత్మగౌరవం గురించి ఆలోచించలేని స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేసిందని అన్నారు. గ్రామాల్లో రోడ్లు, మురికి కాలువలు, వీధిదీపాలు వంటి కనీస వసతులు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో నిర్వీర్యమైన పంచాయతీలను పటిష్టం చేయడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అపార కృషి చేసిందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులు పెంపొందించే లక్ష్యంతో, గ్రామాల రూపురేఖలు మార్చే ఆశయంతో పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో అంతర్గత రహదారులు, మురికి కాలువలు, వీధిదీపాలు, సెంట్రల్ లైటింగ్,డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు వంటి అనేక కీలకమైన పనులను కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందన్నారు.గ్రామాల్లో మహిళలు ఆత్మగౌరవంతో జీవించేందుకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, కట్టెల




పొయ్యిల బాధల నుంచి విముక్తి కల్పించడానికి ఉజ్వల గ్యాస్ యోజనను ప్రారంభించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనన్నారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల జీవితాలను దయనీయ స్థితికి నెట్టిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని విమర్శించారు. గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే స్థితి బీఆర్ఎస్ పాలనలో వచ్చిందన్నారు.రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచులను ఆదుకుంటామని,పంచాయతీ వ్యవస్థను గాడిలో పెడతామని చెప్పిన మాటలు మాటలుగానే మిగిలిపోయాయని అన్నారు.అప్పుల పాలై అల్లాడుతున్న సర్పంచుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపి, రెండేళ్లుగా పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా గ్రామాలను గోసపెట్టిందని విమర్శించారు.గ్రామపంచాయతీలకు రెండేళ్లుగా ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఇప్పుడు మాత్రం 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తుందని ప్రజలు గ్రహించాలని కోరారు. గ్రామాల్లో జరిగిన అన్ని పనులు కేంద్ర నిధులతోనే జరిగినా, క్రెడిట్ తమదేనని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చెప్పుకోవడం ప్రజలను మోసం చేయడమేనన్నారు.కాంగ్రెస్,బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేయడం దండగ అని, బీజేపీ అభ్యర్థులకు ఓటు వేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.మాయమాటలకు మోసపోకుండా ఈ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని,పార్లమెంటు పరిధిలోని గ్రామాలకు వేల కోట్లు మంజూరు చేయించారని తెలిపారు.గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ గ్లోబల్ ఐకానిక్ అవార్డు అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూవీ మేకప్ ఆర్టిస్ట్ సాయిభాను

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మూవీ మేకప్ ఆర్టిస్ట్, మహిళా నాయకురాలు, సామాజిక సేవకురాలు, ఉమెన్స్ వారియర్స్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ అయిన సాయిబాను, నీతి ఆయోగ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ ఫౌండర్ కొప్పుల విజయ్ కుమార్ నేషనల్ చైర్మన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు హెూల్డర్ ఆధ్వర్యంలో, హిపోన్ డాక్టర్ పద్మ కమలాకర్, ఐపీఎస్ శ్రీనివాస్, సైదులు వారి చేతుల మీదుగాతెలంగాణ సరస్వత



పరిషత్ కింగ్ కోటి హైదరాబాద్ లో " డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ గ్లోబల్ అచీవ్మెంట్ అవార్డు" తీసుకోవడం జరిగింది. సామాజిక సేవ చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న సాయిబాను. మూవీ మేకప్ ఆర్టిస్ట్ గా ఎదుగుతూ,మహిళలకు ఉచితంగా కొత్తగూడెం లో బ్యూటిపార్లోర్ ట్రైనింగ్ ఇస్తున్నారు. కేరళ నుంచి స్పెషల్ గా తెప్పించే హెయిర్ ఆయిల్స్, వెయిట్ లాస్ ఆయిల్స్ చాలా తక్కువకే అందరికి ఇస్తున్నారు.మహిళలు ఎల్లపుడు తమ కాళ్ళ మీద తాము నిలబడేలాగా చేస్తున్నారు. మహిళలలో ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసి ధైర్యంను నింపుతూ ముందుకు దూసుకుపోతున్నారు. ఏ ఆడపిల్లకు అన్యాయం జరిగిన ముందు ఉండి పోరాటం చేస్తున్నారు. సామాజిక అసమానతలకు గురికాకుండా, మానవ హక్కుల గురించి అవగాహనా కల్పిస్తున్నారు. మహిళలు రాజకీయాలలో కూడా ఇంకా అభివృద్ధి చెంది ముందుకు రావాలి. ఇలాంటి అవార్డ్స్ మరెన్నో రావాలి అని కోరుకుంటున్న. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా... హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొప్పుల విజయ్ కుమార నేషనల్ చైర్మన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ,మరియు డాక్టర్స్, లాయర్స్, ఐపీఎస్ పోలీస్ ఆఫీసర్స్, పాల్గొన్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు.సాయిబాను. భద్రాద్రి కొత్తగూడెం, ఫోన్ :7729923205.

# పరకాల పట్టణ సమస్యల పరిష్కారానికి సిపిఎం వినతిపత్రం

**– మున్సిపల్ కమిషనర్ అంజయ్యకి ప్రతినిధుల బృందం వినతి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11



సిపిఎం పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్యని కలిసి పట్టణంలో నెలకొన్న ముఖ్య సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూప్రధాన రహదారులు, ముఖ్యంగా బస్టాండ్ పరిసరాల్లో పండ్ల బండ్లు ఆక్రమణగా ఉండడం వల్ల ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలోని 2వ వార్డులో రోడ్డు, డ్రైనేజీలు లేకుండా ప్రజలు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని, వెంటనే శాశ్వత పరిష్కారం తీసుకోవాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. పరకాలలో మొత్తం 22 వార్డుల్లోనూ ప్రాథమిక సౌకర్యాల లోపం ఉన్నందున, వాటిని ప్రాధాన్యంగా గుర్తించి చర్యలు తీసుకోవాలని సిపిఎం ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్ పాల్గొన్నారు.

# వశిష్ట బిర్యాని 120 రూపాయల కు రెండు బిర్యానీలు తీసుకుంటే లక్కీ డ్రా ద్వారా కూపన్ ఇవ్వబడును

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11




ఆర్మూర్లో వశిష్ట బిరియాని లో అతి తక్కువ ధరలకే బిర్యాని లభించును కేవలం ఒక్క 120 రూపాయలకే తిన్నంత బిర్యాని లభించును. రెండు బిర్యానీలు తీసుకున్న వారికి ఒక లక్కీ డ్రా ద్వారా కూపన్ ఇవ్వబడును ఆ కూపన్ లో విజేత పొందిన వారికి ఒక ఎలక్ట్రిక్ వాహనం లక్కీ డ్రా ద్వారా ఇవ్వగలరు ప్రజలు అధిక సంఖ్యలో ఇక్కడ వచ్చి భోజనానికి సదుపాయం తక్కువ ధర కాకుండా ప్రజలకు తృప్తిపరిచే ఆహారం వారు ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ప్రజలకు సేవ భావాలతో ఇవ్వడం జరుగుతుంది. రెండు బిర్యానిలు తీసుకున్న వారికి డ్రా ద్వారా అందరి సమక్షంలో డ్రా నిర్మించబడును. డ్రాలో విజేత పేరు మొబైల్ నెంబర్ ద్వారా తెలుపబడును

# ఏపీపీ రాతపరీక్ష వాయిదా వేయాలి

**తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11



పంచాయతీ ఎన్నికల రోజే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) రాతపరీక్షను నిర్వహించడం వల్ల వేలాది మంది గ్రామీణ ప్రాంతాల న్యాయవాదులు ఇబ్బందుల్లో పడుతున్నారని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పరీక్ష తేద్నీ మార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ నెల 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని, ఇదే రోజున ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, అలాగే మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఏపీపీ రాతపరీక్షలను పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహిస్తోందని ఆయన చెప్పారు.పరీక్షా కేంద్రాలను కేవలం హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించడం లేదా పరీక్షకు హాజరుకావడం అనే రెండు సమస్యల మధ్య నిలిచిపోయారని ముక్కెర రాజు ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు (ఆర్టికల్ 326)తో పాటు భావప్రకటన స్వేచ్ఛ (19(1)(%ఖు%))లో ఇది అంతర్లీనంగా భాగమని ఆయన వివరించారు.న్యాయవాదుల హక్కులను పరిగణనలోకి తీసుకుని ఏపీపీ రాతపరీక్షను వాయిదా వేసేందుకు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు వెంటనే పునరాలోచించాలని ఆయన కోరారు.

# అవినీతి నిర్మూలన దినోత్సవం శిశు మందిర్‌లో విద్యార్థుల ప్రతిభకు మెరుగు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11



అవినీతి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని హమారా ఉన్నత్ మార్గ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో వివిధ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, ఉపన్యాస విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వ్యాసరచనలో ప్రథమ బహుమతిని బొమ్మ సాయి శ్రేష్ఠ, ద్వితీయ స్థానాన్ని నామాల దేవిశ్రీ, తృతీయ స్థానాన్ని ఎర్ర అభిజ్ఞ దక్కించుకున్నారు. ఉపన్యాస పోటీలో ప్రథమ గాండ్ల రక్షిత, ద్వితీయ కొమ్ము మహేష్, తృతీయ స్థానాన్ని ఆదిత్య సాధించారు. విజేతలకు హమ్ వ్యవస్థాపకుడు ధన్నూరి సాగర్ బహుమతులు అందజేశారు.భవిష్యత్తు భారత పౌరులుగా అవినీతిని ఎదిరించే ధైర్యం, నైతికత ప్రతి విద్యార్థిలో ఉండాలి అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుంద్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్‌దయాళ్ రావు, అప్పిడి వకులా దేవి తదితరులు అభినందనలు తెలిపారు.లంచం ఇవ్వడం%-%తీసుకోవడం రెండూ నేరాలేనని, అవినీతి నిర్మూలనలో ప్రతి పౌరుడు తమ పాత్రను పోషించాలంటూ పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి విద్యార్థులకు సూచించారు.

# సమస్యతో ఉన్నవారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

**– హెచ్ఆర్సీఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11**



అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పెద్దపెల్లి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ ఆధ్వర్యంలో రామగుండంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్ ఆదేశాల మేరకు, జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి మాదాసి చారేంద్ర సూచనల మేరకు మానవ హక్కుల గురించి, నిత్యజీవితంలో మానవ హక్కుల ప్రాధాన్యత గురించి చర్చించారు, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని భారత ప్రజలకు రాజ్యాంగం అందించారని. రాజ్యాంగం భారత పౌరులుగా మనకు ఇచ్చిన ప్రతి హక్కులను వినియోగించుకోవాలని, సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి రామగుండం అక్బర్ నగర్ లోని హెచ్ఆర్సీఐ జిల్లా కార్యాలయం తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని, సమస్యతో మా దగ్గరికి వచ్చిన వారికి పరిష్కారం దొరికే వరకు అండగా ఉంటామని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ తెలిపారు. తదనంతరం విటల్ నగర్ లోని అమ్మ పరివార్ అనాధాశ్రమంలో 100 మందికి భోజనాలను ఏర్పాటు చేసి, వీర్లపల్లిలోని ఈశ్వరా కృప వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని పెద్దపెల్లి జిల్లా హెచ్ఆర్సీ అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండల రాజేందర్ కుమార్, బొంకూరి కైలాసం, సిహెచ్ చంద్రకాంత్, జాగటి శాంతమ్మ, గుండవెల్లి లక్ష్మి అబ్దుల్ సలీం, సిరికొండ కోటి, అజీమ్, %ణతీ% రామ్మూర్తి, సరిత, మురళి, సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమామిడిపల్లిని ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేస్తా

**– స్వతంత్ర అభ్యర్థి ఆడేపు స్రవంతి దయాకర్**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11**



ఒంటిమామిడిపల్లి గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆడేపు స్రవంతి దయాకర్, గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రజలనుంచి ఆశీర్వాదం కోరుతున్నారు. చదువుకున్న అభ్యర్థిగా, గ్రామ సమస్యలను బాగా తెలుసుకున్న తనను ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు, ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మీడియాతో మాట్లాడుతూ స్రవంతి దయాకర్ చెప్పారు: "ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే పోటీలోకి వచ్చాను. మీ ఊరి ఆడబిడ్డగా మీ కష్టసుఖాలలో పాలు పంచుకుంటాను. మీ సమస్యలే నా కుటుంబ సమస్యలుగా భావిస్తాను. ఒంటిమామిడిపల్లిని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడం నా సంకల్పం."

**అభివృద్ధి హామీలు:**

గ్రామంలోని శ్రీరాముల వారి ఆలయ నిర్మాణం బొడ్రాయి నిర్మాణం ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం బీరన్న దేవాలయానికి రహదారి ఏర్పాటు యువతీ యువకులకు జిమ్ ఏర్పాటు విద్యార్థుల కోసం గ్రంథాలయం ఏర్పాటు గతంలో తాము చేసిన అభివృద్ధి పనులు ప్రజలు గుర్తుంచుకోవాలని, ఈసారి కూడా విశ్వాసంతో తనకు కేటాయించిన ఉంగరం గుర్తుపై భారీ మెజారిటీతో గెలిపించాలని ఆడేపు స్రవంతి దయాకర్

# మహిళా హత్య కేసు లో నిందితుడ్ని రిమాండ్ కి తరలింపు

**– స్తంభంపల్లి గ్రామంలో జరిగిన మహిళాహత్య కేసు వివరాలు వెల్లడించిన జగిత్యాల డి.ఎస్.పి , డి. రఘుచంధర్**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11**

రోకలి బండతో కొట్టి మహిళను దారుణంగా హత్య చేసిన ఘటన జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో మంగళవారం జరగగా విషయం తెలుసుకున్న ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలోని ఎస్సైలు ఉదయ్ కుమార్ కృష్ణ సాగర్ రెడ్డి మహేష్ కుమార్ ఆధ్వర్యంలోని పోలీసులు సంఘటన స్థలం కు హుటా హుటిన చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన విషయం తెలిసినదే మహిళను హత్య చేసిన నిందితుడు మండలి నరేష్ స్థానిక పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడని పోలీసులు తెలిపారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ రఘు చందర్ రెడ్డి పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు పరిచి తెలిపిన వివరాలు ప్రకారం గా మండలి నరేష్ తండ్రి పోచయ్య, వయస్సు 33 సంవత్సరాలు, గ్రామం స్తంభంపల్లి అను అతడు అతినారపు అలివేలు తండ్రి బాల లింగయ్య, వయస్సు: 38 సంవత్సరాలు, మామిళ్లపల్లె గ్రామం, ఉప్పునుంతల మండలం, నాగర్ కర్నూల్ జిల్లా ప్రస్తుత నివాసం హైదరాబాద్.లో ఉంటున్న అలివేలుతో పరిచయం ఏర్పడినది నిందితుడు మండలి నరేష్ ఉపాది కోసం తన భార్య పిల్లలతో హైదారాబాద్ వెళ్లి అక్కడ సుచిత్ర లోని ఎస్బిఐ కాలని లో నివాసం వున్న సమయంలో, సుమారు 5-సంవత్సరాల క్రితం నిందితునికి మృతురాలు అతినారపు అలివేలు తో పరిచయం అయినది. మృతురాలుకు ఇద్దరు కోడుకులు సంతానం వున్నారు, సంసారం విషయంలో వచ్చిన గొడవల వలన తన భర్త తో విడాకులు తీసుకున్నది. ఈ క్రమంలో నిందితుని మరియు మృతురాలి పరిచయం అక్రమ సంబందంగా ఏర్పడినది, వీరి అక్రమ సంబందం నిందితుని భార్యకు తెలియగా, ఆమె సుమారు 2 సంవత్సరాల క్రితం తన తల్లి తండ్రుల వద్దకు పిల్లలతో వెళ్లి అక్కడే ఉంటున్నది. దానితో మృతురాలు తన భార్య పిల్లలను వదిలి తనను పెళ్లి చేసుకోవాలని నిందితున్ని తరుచు ఇబ్బంది పెడుతుండేది, మరియు నిందితుని



ఇంటికి స్తంభంపల్లి గ్రామం కు కూడా వెళ్లి గొడవ చేస్తుండేది. 2024 సంవత్సరంలో, వారిద్దరికీ డబ్బులు అవసరం వుండగా, మంచిర్యాలలో కూస లక్ష్మి, వయస్సు 55 సంవత్సరాలు అను ఆమెను ఇద్దరు కలిసి చంపి ఆమె వద్ద వున్న బంగారం ను దొంగాలించినారు, అట్టి మర్డర్ కేసులో ఈ సంవత్సరం వాళ్ళిద్దరూ దొరుకగా మంచిర్యాల పోలిస్ వారు ఆదిలాబాద్ జిల్లా జైలు కు పంపినారు, ఇద్దరు జైలు నుంచి మూడు నెలల క్రితం రిలీజ్ అయినారు.తేది: 09.12.2025 రోజున కూడా సుమారు సాయంత్రం 5.00 గంటల సమయంలో మృతురాలు స్తంభంపల్లి గ్రామంలోని నిందితుని ఇంటికి వచ్చి, నిందితుని ఇంటి వద్దనే ఉంటానని తనను పెళ్లి చేసుకోవాలని లేదంటే తన పేరు మీద, అతని కుటుంబ సభ్యుల పేరు వ్రాసి అతని ఇంటి ముందర ఉన్న బావిలో దూకి చచ్చిపోతానని బెదిరించినాది నిందితునితో గొడవ పెట్టుకున్నది, దానితో మృతురాలిని నిందితుడు ఎలాగైనా ఆమెను అడ్డు తొలగించుకోవాలని మరియు చంపాలనే ఉద్దేశ్యం తో అక్కడే ఉన్న రోకలి బండతో మృతురాలి తలపై బలంగా పలు సార్లు కొట్టగా తలపై తీవ్ర గాయమై మృతురాలు అక్కడికక్కడే రక్తమడుగులో చనిపోయినది. తరువాత నిందితుడు వెల్గటూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి లొంగిపోయినాడు.పై సంఘటనపై, ఎస్సై పి.ఉదయ్ కుమార్, వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా, ధర్మపురి సి ఐ, ఎ. రాంనర్సింహారెడ్డి కేసును దర్యాప్తు చేపట్టనైనది. కేసు దర్యాప్తు లో ధర్మపురి సీఐ, ఎ. రాంనర్సింహారెడ్డి మృతురాలిని చంపడానికి ఉపయోగించిన రోకలి బండను, మరియు మృతురాలి ఫోన్, నిందితుని ఫోన్ స్వాదీన పరుచుకోనైనది. నిందితుడు మండలి నరేష్ ను రిమాండ్ నిమితం గౌరవ ధర్మపురి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచి రిమాండ్ కి తరలించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి ఎస్సై ఉదయ్ కుమార్ పోలీసులు ఉన్నారు

# బిఆర్ఎస్ దొంగ హామీలను నమ్మి మోసపోవద్దు..

**– హనుమకొండ డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాం రెడ్డి**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11**



కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకుంటామని హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పర్వతగిరి మహేశ్వరి రాజును గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇనుగాల మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ధ్వజమెత్తారు. బీఆర్ ఎస్ నాయకులు అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి.. జనాలను పీడించారని అన్నారు. బీఆర్ ఎస్ నాయకులు మళ్లీ కల్లబొల్లి మాటలతో.. సెంటిమెంటు డైలాగులతో జనాలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలను ఆరంభించారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకం సంక్షేమ, అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సర్కారుపై ఉన్న నమ్మకమే తెలంగాణ రైజింగ్‌కు లభించినా స్పందన నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీయే.. స్థానిక సంస్థల్లో అధికారంలోకి వస్తే గ్రామాలకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులనే గెలిపించాలని ఈసందర్భంగా ఇనుగాల పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బి.ఆర్.ఎస్ లోకి 20 కుటుంబాలు చేరిక

**– బి.ఆర్.ఎస్ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఏ.యం.సి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణ్ రావు**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11**

పెనుబల్లి మండల పరిధిలో వీ.ఎం బంజర్ పంచాయితీ లో కాంగ్రెస్ నుండి బి.ఆర్.ఎస్ లోకి 20 కుటుంబాలు బుధవారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఏ.యం.సి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణ్ రావు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాలు మేరకు పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. వీ.ఎం బంజర్ కి చెందిన భూక్యా రాజబాబు కి కండువా కప్పి స్వాగతం పలికారు ఆయనతో పాటు తేజవత్ భద్రు, భానోత్ భద్రు, ఇస్లావత్ హరి, శంకర్, తేజవత్ నాగేశ్వరావు, భూక్యా రాణి, ఇస్లావత్ సునీత, మేకతోట్టి కృష్ణవేణి, తేజవత్ సోని, సక్రి, భద్రమ్మ, పద్మ, భూలి, చంద్రమ్మ, వీరితో పాటు మరి కొందరు తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చెక్కిలాల..మాట్లాడుతూ కెసిఆర్ చేసిన అభివృద్ధిని సండ్ర చేసిన పనులను చూసి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది ఎన్నో పార్టీ ల నుండి తెరాస లోకి చేరుతున్నారని అన్నారు అదేవిధంగా ఇక్కడ కూడా రాజబాబు తో పాటు పలు కుటుంబాలు పార్టీ లోకి చేరటం చాలా సంతోషం అన్నారు రాబోయే కాలం అంత మనదే అని ఎవ్వరు కూడా ఆధర వద్దు భేధర వద్దు అని బయపడాల్సినంత అవసరం ఎవ్వరికి లేదని అభయం ఇచ్చారు ఈ ప్రాంత ప్రజలకు 108 వాహనం కంటే ముందు వచ్చే సమర్థవంతమైన నాయకుడు మన



సండ్ర ఉన్నారని ఆయనతో పాటు మండల తెరాస పార్టీ ఉందని అన్నారు ధైర్యంగా ముందుకు సాగి తెరాస పార్టీ బలపర్చిన అభ్యర్థి టీడీపీ, బీజేపీ నాయకుల సహకారం తో ముందుకు సాగటం జరుగుతుందని రాజబాబు ను అఖండ మేజారిటీ తో గెలిపించాలని అన్నారు ఏ ఏ పార్టీ నుండి గెలిచినా కూడా గ్రామానికి సర్పంచ్ ప్రధమ పౌరుడు అని అది రాజ్యాంగం ఇచ్చిన హాక్కు అని ఎవ్వరి బెదిరింపులకు భయపడొద్దని అన్నారు. ఈ కార్యక్రమం లో చెక్కిలాల లక్ష్మణ్ రావు తో పాటు మాజీ సర్పంచ్ తేజావత్ తవునాయక్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ గౌస్, మండల యసి సెల్ నాయకులు కోట ప్రభాకర్ సీనియర్ నాయకులు వేముల సురేష్ గౌడ్, మరకాల చంటి, మరకాల వెంకీ, బజ్జూరి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# నిందితుడు కర్రి నరేష్.




**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 11**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

చేర్యాల మండలం ముత్యాల గ్రామానికి చెందిన సోటె నర్సమ్మ అనే మహిళ మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో తన ఇంట్లో ఒంటరిగా మంచం మీద కూర్చుని ఉండగా , ఒక గుర్తు తెలియని వ్యక్తి హెల్మెట్ పెట్టుకుని ఆమె ఇంటి వద్దకు వచ్చినాడు. నీవు ఎవరు అని అడగగా అతను ఒక్కసారిగా బయటకు వెళ్లి మళ్లీ వెంటనే ఇంటి లోపలికి వచ్చి మహిళ మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడు ( 32 గ్రాములు )గుంజుకొని పారిపోయినాడు అని ఫిర్యాదు మేరకు చేర్యాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. దర్యాప్తులో భాగంగా నిందితుడు కర్రి నరేష్ గా గుర్తించడమైనది. నేరంలో ఉపయోగించిన హోండా డ్రీమ్ నియో బైక్, ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పరుచుకొని జ్యూడిషియల్ కస్టడికి పంపించడం జరిగినది.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**– నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11**

నాగర్ కర్నూల్ జిల్లా నూతనంగా మండల కేంద్రమైన పదర గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నుండి గత 5 సంవత్సరాల నుండి సర్పంచ్ గా కొనసాగిన ప్రేమ్ కుమార్ స్టేట్ గవర్నమెంట్ %దీ=ూ% ఐనప్పటికి తన సొంత నిధులతో ఊరిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. తాను మళ్లీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున తన భార్య అయిన అనిత ప్రేమ్ కుమార్ ని సర్పంచ్ గా బరిలోకి దింపి స్థానిక ఎమ్మెల్యే మరియు %జవీ% రేవంత్ రెడ్డి గారి చొరవతో పదర మండల కేంద్రాన్ని మరింతగా అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి చేసి చూపిస్తా గ్రామ సర్పంచి గా కాకుండా గ్రామ సేవకురాలిగా ఉంటానని అనిత ప్రేమ్ కుమార్ అన్నారు. మారుమూల గ్రామం అయిన పదర గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకురావడానికి తనకు మరొక అవకాశం ఇవ్వాలని కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు కోరారు



# ప్రశాంత్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా రుక్మిణి

- పొంగులేటి ఆశీర్వాదంతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి
- 2013లో సర్పంచ్ గా చేసిన అనుభవం
- దాదాపు 10 కోట్లతో అభివృద్ధి పనులు చేసిన చరిత్ర



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11

చుంచుపల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రామవరం ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మాజీ సర్పంచ్ రుక్మిణి అలావత్ బుధవారంరోజు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు రుక్మిణి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ఓటర్లను కోరడం జరిగింది.కచ్చితంగా జిల్లాలో మండలాల్లో పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రశాంత్ నగర్ అభ్యర్థి రుక్మిణి మాట్లాడుతూ 2013లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఆనాడు మెజార్టీతో గెలిచి దాదాపు పది కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రశాంత్ నగర్ గరిమెలపాడు పెనుబల్లిలో చేయడం జరిగిందని ఐటీడీఏ పీవోగా దివ్య పనిచేసిన సందర్భంలో 70 లక్షల రూపాయలతో ప్రశాంత్ నగర్ నుండి గరిమెలపాడు బ్రిడ్జి వేయించిన చరిత్ర నా హయాంలోనే జరిగిందని ఆనాడు రోడ్డులు సైడ్ కాలువలు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని నా భర్త నరసింహారావు సకారంతో మరోసారి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానని పోటీలో ఉండి గెలిచి తీరుతానని భీమా వ్యక్తం చేశారు ఆనాడు పెనుబల్లి పంచాయతీ ఆఫీసు నేనే కట్టించానని అంగని వాడి ఆయాగా ఆనాడు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ టికెట్ తో 2013లో గెలుపొంది ప్రజాసేవ చేశానని నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదంతో పోటీలో ఉండే గెలిచి తీరుతానని నేను చేసిన అభివృద్ధి నన్ను గెలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన ప్రశాంత్ నగర్ సర్పంచ్ అభ్యర్థి రుక్మిణి హలవాత్. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఊగంటి గోపాలరావు యూత్ కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని సత్యనారాయణ ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ బోదాసు కనకరాజుకు ఆమదాల కృష్ణారావు మునిగిశెట్టి నాగేశ్వరరావు ఎస్సీబీ నగర్ సత్యనారాయణ శ్రీరామ్ శ్రీకాంత్ కందుల నాగేష్ గరిమెలపాడు జనార్ధన్ గుమ్మడి ఎర్రయ్య మేషన్ కాలనీ రాజు శివ బబ్బులు పాసి రమేష్ లోతు క్రాంతి కుమార్ బోడ హుస్సేన్ భూక్య రాందాస్ మహిళా నాయకురాలు బోదాసులత గుంజి లలిత పుష్ప పతంగి సునీత మాజీ వార్డ్ నెంబర్ మునగాల విజయ పాసి పూజ వసుంధర తదితరుల సహకారంతో సర్పంచ్ అభ్యర్థిగా రుక్మిణి పోటీ చేస్తున్నారు.

# అభివృద్ధితో మైకోడ్ గ్రామ రూపు రేఖలు మారుస్తా

- సర్పంచ్ అభ్యర్థి బిరాదర్ రేవప్ప
- మైకోడ్ గ్రామం అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో చూపిస్తా

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11



కత్తెర గుర్తుతో మైకోడ్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వస్తున్న బిరాదర్ రేవప్ప మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద వినిపించే సమస్యలు నీటి కొరత, రహదారుల సమస్య, యువతలో నిరుద్యోగత, మహిళా చేతివృత్తులకు అవకాశాలు లేవు ఇవన్నీ తెలుసుకొని పరిష్కారం కోసం ముందుకు వచ్చిన బిరాదర్ రేవప్ప గ్రామంలో చిన్న సమస్య అయినా, పెద్ద సమస్య అయినా, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు అతనికి బాగా తెలిసినవే వాటి మీద దృష్టి పెట్టి వాటికి శాశ్వతమైన పరిష్కారాలు తీసుకురావాలన్న తపనతో సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు అడుగు వేశాడు పదవి కోసం కాదు పల్లె గురువుగాతి కోసం అనే దృఢ నిశ్చయంతో ఆయన కత్తెర గుర్తుతో ప్రజల ముందుకు వచ్చాడు.మైకోడ్ గ్రామ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లాలని ఆశించే ప్రతి కుటుంబం వెంటే ఉండే నాయకత్వం అతడే బిరాదర్ రేవప్ప. ఈసారి మీ ఓటు కేవలం ఓటు కాదు గ్రామ అభివృద్ధికి మీ మద్దతు, మీ ఇంటి భవిష్యత్తుకి, మీ నిర్ణయం, కత్తెర గుర్తు మైకోడ్ గ్రామ అభివృద్ధికి కొత్త బాట.

# లోకానికి నిజమైన వెలుగు క్రీస్తే

- జీవితాలను మార్చే మార్గమే క్రైస్తవ మార్గం
- అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11

లోకానికి నిజమైన వెలుగు యేసుక్రీస్తేనని ఐక్య క్రిస్మస్ సంబరాలలో అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం రాత్రి పట్టణములో చంద్రుపట్ల రోడ్డు నందు లక్కినేని గ్రౌండ్ నందు ఇండిపెండెంట్ అసోసియేషన్ క్రిస్టియన్ కమిటీ మండల శాఖ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఐక్య క్రిస్మస్ వేడుకలు రెవ తేళ్ల ఎబినేజర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ క్రిస్మస్ సంబరాలకు వాక్య ఉపదేశకులుగా డాక్టర్ జాన్ వెస్లీ, విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సంబరాలను ఉద్దేశించి డాక్టర్ జాన్ వెస్లీ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తు ప్రభువుని ఆరాధించుటని క్రిస్మస్ కు చారిత్రాత్మక ఆధారం ఉందని అన్నారు. క్రీస్తు ప్రభువు పశువుల పాకలో జన్మించిన సమయంలో పరలోకము నుండి దేవదూతల సమూహము భూమి మీదకు ఏతెంచి క్రీస్తు ప్రభువుని మహిమ పరిచిన సమయంనే మొట్టమొదట క్రిస్మస్ జరిగిందని తెలిపారు. క్రిస్మస్ అనేది సాంప్రదాయంగా చేసే పండుగ కాదని తెలిపారు. క్రీస్తు ప్రభువు నిజమైన లోకరక్షకుడని విశ్వసించి హృదయాలలో చేర్చుకున్న వారి జీవితంలో జరిగించిన ఆరాధనే క్రిస్మస్ అన్నారు. చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తీసుకువచ్చి వారి జీవితాలు మార్చే మార్గమే క్రైస్తవ మార్గము అన్నారు. ప్రతి ఒక్కరూ ఆ మార్గాన్ని అనుసరించాలని అప్పుడు వారి జీవితాల్లో వెలుగు నింపబడుతుందని అన్నారు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరిగే పండుగని, చారిత్రాత్మకంగా చేసే పండుగని, ఇది ఆధ్యాత్మికమైన పండుగని, క్రిస్మస్ అంటే క్రీస్తు ప్రభువుని ఆరాధించే పండుగని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చలిని సైతం లెక్కచేయకుండా దైవ వర్తమానాన్ని వినడానికి వివిధ గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన వారందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రేమతత్వముతో మార్పు సిద్ధిస్తుంది:

ప్రతి ఒక్కరూ ప్రేమ తత్వముతో జీవించే జీవితాలలో ఖచ్చితమైన మార్పు సిద్ధిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయబాబు అన్నారు. క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎదుటివారిని ప్రేమించాలని ప్రేమిస్తే మోక్షం కలుగుతుందని తెలిపారు. ఈనాడు సమాజంలో చిన్న పిల్లలను హింసించే పరిస్థితి సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ప్రేమతో మనుషుల మనసులను గెలుచుకోవాలి అన్నారు. ప్రేమే మనుషుల జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని తెలియజేశారు. మతాలు వేరైనా, గ్రంథాలు వేరైనా ప్రేమతో ప్రజలలో మార్పు తీసుకురావాలని యేసు క్రీస్తు ప్రభువు ప్రేమ సమాధానము,శాంతిని కలుగజేస్తుందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఆయన ప్రేమ తోడుగా ఉండాలని ఆకాంక్షిస్తూ క్రిస్మస్ సంబరాలలో ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.






### క్రీస్తు ప్రేమ దయను విడిచి పెట్టొద్దు:

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు క్రీస్తు ప్రేమను, దయను, శాంతి, సమాధానమును విడిచిపెట్టొద్దని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ అన్నారు. ఐక్య క్రిస్మస్ సంబరాలలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఎఐసిసి మండల కమిటీ, క్రైస్తవ సేవకులు, గ్రామ పెద్దలు, అధికారులకు, అనాధికారులకు, క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో ప్రతి సంవత్సరం ఐక్య క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడానికి స్థలాన్ని ఇస్తున్న మాజీ జెడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### క్రైస్తవులకు ఎల్లవేళలా అండగా ఉంటాం:

క్రైస్తవ సమాజానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రదర్ బాలరాజు అన్నారు. 2025 సంవత్సరములో ఎఐసిసి ద్వారా జరిగిన కార్యక్రమాల నివేదికను చదివి నివేదించారు. ఏఐసిసి ద్వారా జరుగుతున్న నిరవధిక కార్యక్రమాల కోసం అందరూ ప్రార్థన సహాయం అందించాలని కోరారు. అన్ని విషయాల్లో ప్రోత్సాహం అందిస్తున్న ప్రియతమ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సమాజం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని సమాజానికి,ప్రజలకు, ప్రభుత్వానికి చేరవేసే విధంగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు కు అభినందనలు తెలిపారు. ఐక్య క్రిస్మస్ సంబరాలలో చిన్నారులతో ఆధ్యాత్మిక, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చూపరులకు వారి ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు రెవరెండ్ టీ నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు జల్దీ జైపాల్, ఐక్య క్రిస్మస్ నిర్వాహక కమిటీ సభ్యులు జాన్ పరంజ్యోతి, దయాకర్, సుందర్ రాజు, తిమోతి, రాజశేఖర్, జీవన్ కుమార్, మహేష్, థామస్, సమర్పన్ పాల్, దాసన్న, కెనడి రాజు, డాక్టర్ అచ్యుత రెడ్డి, జాక్ జిల్లా కమిటీ, సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల సేవకులు వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

# మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకుందాం... బి.ఆర్.ఎస్. టీడిపి ఉమ్మడి పార్టీల బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి: మెచ్చు లలిత

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11



బీ ఆర్ఎస్ , టిడిపి ఉమ్మడి పార్టీలు బలపరిచిన, మెచ్చు లలిత ( ఇంటర్ ) మల్కవరం సర్పంచి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న ములకలపల్లి మాజీ జడ్పీటీసి సున్నం నాగమణి బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు, (స్వంత పంచాయతీ),మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు అంకత ఉమామహేశ్వరరావు అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మల్కవరం గ్రామ పంచాయతీ సర్పంచి, మెచ్చు లలిత,ఉంగరంగుర్తుకు ఓటు వేయాలని , మల్కవరం , తాల్లమడ , గుత్తవారిగూడెం ,గ్రామాలలో ప్రచారం చేసిన సున్నం నాగమణి మాజీ జడ్పీటీసీ , అంకత ఉమ మహేశ్వర రావు మండల బి ఆర్ ఎస్ నాయకుడు, కొనుసోతు రూప్ సింగ్ మాజీ సర్పంచ్, బుదే కృష్ణయ్య టీడీపీ నాయకుడు నల్లపు మోహన్ రావు బత్తుల మురళి , కొండ్రు మురళి మడివి బాబు వంకా రాము పర్షక మారేష్ వంకా సుశీల పెనుబల్లి విజయ మెచ్చు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11



నందిగామ చైతన్య డిగ్రీ కళాశాల నందు ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ షేక్ రియాజ్ ఈ సందర్భంగా జడ్జి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలో పుట్టిన ప్రతి మనిషికి వారి హక్కులకు భంగం కలిగించకుండా ఉండాలని అదేవిధంగా ఎక్కడైనా వివక్షకు గురవుతున్న వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పాలకులు పై ఉన్నదని వివిధ దేశాల్లో వివక్షకు గురి అవుతున్న వారి హక్కుల న్యాయ పోరాట ఫలితమే అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం అని పేర్కొన్నారు విద్యార్థులు సత్ప్రవర్తలతో ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు వెయ్యాలని తత్ ద్వారా తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చాలని యువత సమాజంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని గంజాయి కొక్కేన్ వంటి మత్తు పదార్థాలకు యువత బానిస కాకూడదని ఆ విధముగా ఎవరైనా చేసినట్లయితే వారి జీవితాలు చీకటి మయం అవుతాయని పేర్కొన్నారు సమాజంలో ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ సమానత్వం వంటి హక్కులకు ఎవరు కూడా భంగం కలిగించ కూడదని అలా కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు ట్రెజరర్ షేక్ ఆజాద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వేల్పుల కిషోర్ సీనియర్ న్యాయవాదులు పెసరమెల్లి సురేష్ కొమ్మినేని మౌళేశ్వరరావు గుర్రాల వెంకటరత్నం షేక్ దాదాసాహెబ్ ఆత్కూరి బాలాజీ మల్సీ స్టాఫ్ గంగా జ్యోతి ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# నాయకుల ఆధ్వర్యంలో వినాయకపురం BRS ప్రచారం ఉధృతం!

- అభివృద్ధికి ఉంగరం గుర్తుకు ఓటు వేసి BRS అభ్యర్థిని గెలిపించండి: జుజ్జురి వెంకన్నబాబు
- ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేసిన కొవ్వాసి దీవెన

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11

అశ్వారావుపేట మండలం, వినాయకపురం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం బుధవారం ఉధృత రూపం దాల్చింది. ఈ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొవ్వాసి దీవెన గెలుపు కోసం మండల నాయకులు, సీనియర్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ తిరిగి, ఓటర్లను కలిసి పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ విస్తృత స్థాయి ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షులు జుజ్జురి వెంకన్నబాబు, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు వగ్గేల పూజ పాల్గొన్నారు. వారు కొవ్వాసి దీవెన కి మద్దతుగా ప్రసంగిస్తూ, వినాయకపురం సమగ్ర అభివృద్ధికి దీవెన గెలుపు అత్యంత అవసరమని ఉద్ఘాటించారు.జుజ్జురి వెంకన్నబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరంతరాయంగా గ్రామస్థులకు అందాలంటే, పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. "గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేసే వ్యక్తి దీవెన. ఆమెను గెలిపిస్తేనే గ్రామం ప్రగతి పథంలో పయనిస్తుంది," అని అన్నారు.వగ్గేల పూజ మాట్లాడుతూ, మహిళా అభ్యర్థిగా దీవెన గెలిపిస్తే, గ్రామ సమస్యల పరిష్కారంలో మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తారని, మహిళల సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా దీవెన మాట్లాడుతూ, ముందుగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కు మరియు వినాయకపురం గ్రామ ప్రజలకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.తాను సర్పంచ్‌గా ఎన్నికైతే, గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తానని, ప్రతి ఒక్కరి సమస్యల



పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. యువత, మహిళలు మరియు వృద్ధుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. నాయకుల ప్రచారంతో గ్రామస్థులలో నూతన ఉత్సాహం కనిపించింది. నాయకులు ప్రతి గడపకూ తిరిగి, ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించి, ఈ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి దీవెనని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

# పరస ఆదయ్య కి నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11



సత్తుపల్లి పట్టణం మూడవ వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన పరస ఆదయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు అద్దంకి అనిల్,చాంద్ పాషా, మేకల నరసింహారావు, సాంబ,చంటి, శ్రీను, పుచ్చ వెంకటేశ్వరరావు, బాబురావు పాల్గొన్నారు.

# బీ ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11



బీ ఆర్ ఎస్, పార్టీ బలపరిచిన మడివి కళావతి (బీ ఎస్ సి డిగ్రీ )సీతాయిగూడెం సర్పంచి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న ములకలపల్లి మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి %ఢ% బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ,మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు , కుంజా వెంకట్ అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల పరిధిలో సీతాయాయిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచి, మడివి కళావతి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని , సీతాయిగూడెం ,కోమ్ము గూడెం , గండిప్రోలు , టేకులుగుంపు ,, తాల్లగుంపు , నల్లమూడిజడ్పిటిసి గ్రామాలలో ప్రచారం చేసిన సున్నం నాగమణి మాజీ జడ్పిటిసి , మోరంపూడి అప్పారావు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు , కుంజా వెంకట్, గొగ్గేల చంద్రం ,కీసర లక్ష్మణరావు , కుంజా వెంకటేశ్వర్లు ,కీసర శ్రీను ,బైట వరమ్మ 1 వార్డు సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11




తనను ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధి చేస్తానని మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పులుసు మాధవి అన్నారు. బుధవారం ప్రచారంలో భాగంగా పార్టీనాయకులు,కార్యకర్తలతోకలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓటు అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నిత్యం ఊరు శ్రేయస్సు కోసం తపించే తనను గెలిపించాలని కోరారు.తాను గెలిస్తే గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టి గ్రామంలోని ప్రతి వీధికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలు గా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనను అక్కున చేర్చుకొని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ నిధులు తెప్పించి గ్రామంలో మౌలిక వసతులు కల్పించి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు.

# నందిగామ డివిజనల్ పశు సంవర్ధక శాఖ సమీక్షా సమావేశం

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11




ఎన్టీఆర్ జిల్లా నందిగామ లో డివిజనల్ పశు సంవర్ధక శాఖ డిడి.డాక్టర్. మోసెస్ వెస్లీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో యన్టీఆర్ జిల్ల పశు సంవర్ధక శాఖ జె.డి. డాక్టర్. హనుమంతురావు పాల్గొని సమీక్ష చేశారు

ఈ సందర్భంగా జె.డి.డాక్టర్.హనుమంతురావు మాట్లాడుతూ నందిగామ డివిజన్ లో ఉన్న పశు సంవర్ధక శాఖ అధికారులు అందరూ తమకు కేటాయించిన లక్షాలను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు కేటాయించిన సమయానికి తమ లక్ష్యాలు పూర్తి చేయని పశు సంవర్ధక శాఖ అధికారుల పై జిల్ల జెడి . డాక్టర్. హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేసి సమయానికి తమకు కేటాయించబడిన లక్షాలను పూర్తి చేయాలని అధికారులను సున్నితంగా మందలించారు

ముఖ్యంగా శీతాకాలం కాబట్టి పశువులకు సెక్స్ సార్టెడ్ సెమెన్ పై దృష్టి పెట్టాలని అన్నారు పశువుల దాణ, గడ్డి విత్తనాలు డి - వార్మింగ్ ఇతర టీకాలు సెమెన్ సకాలం లో పశువులకు వేసే విధంగా ఎడి . అధికారులు వారి కింది స్థాయి సిబ్బంది పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో జెడి . డాక్టర్.హనుమంతురావు డి.డి. డాక్టర్. మోసెస్ వెస్లీ ఎడి.డాక్టర్. కృష్ణమూర్తి ఎడి. డాక్టర్. వెంగళరావు ఎ.డి. డాక్టర్. వెంకట్రావు ఎ.డి. డాక్టర్ . శ్రీనివాసరావు,ఎ.డి. డాక్టర్.భవాని ప్రసాద్ డి.ఎ.ల్.డి.ఎ. గన్నవరం ఈ.ఓ. డాక్టర్ .నాగ భూషణం ఎ.డి.డి.ఎ.ల్. విజయవాడ డాక్టర్ . జి. సుజని వి.ఎ.యస్. లు పారాస్టాఫ్ ఆహ్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# రాయపర్తి గ్రామం అభివృద్ధి నా లక్ష్యం

**- కాంగ్రెస్ అభ్యర్థి రాజా జగత్ ప్రకాశ్ ప్రకటన**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11



రాయపర్తి సర్పంచ్ పదవికి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న రాజా జగత్ ప్రకాశ్ గ్రామస్తులతో మాట్లాడుతూ "రాయపర్తిని మరింత అభివృద్ధి చేయడం నా ఒక్కటే లక్ష్యం" అన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఇంటింటి ప్రచారంలో ఆయన గ్రామస్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన పథకాలు, వాటి ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. గ్రామంలో చిన్న సమస్యైనా వచ్చిన వెంటనే ముందుకువచ్చి పరిష్కారం అయ్యే వరకూ మీతో ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో చదువుతున్న పిల్లలకు అవసరమైన సహాయం అందిస్తూ ఎప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. "ప్రజలు నాపై పెట్టే విశ్వాసమే నా బలం" అని జగత్ ప్రకాశ్ స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కోయడ శ్రీనివాస్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నందిగామ శివాలయం పునరుద్ధరణ పనులను సమీక్షించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11

నందిగామ శివాలయం పునరుద్ధరణ పనులను సమీక్షించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రూ. 1.30 కోట్ల సీజీఫ్ నిధులతో పునర్నిర్మాణం శాండ్ బ్లాస్టింగ్‌తో గర్భాలయ పూర్వ వైభవం పునరుద్ధరణపై ఎమ్మెల్యే సంతృప్తి నందిగామ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య నందిగామ మెయిన్ సెంటర్‌లోని చారిత్రక శ్రీ శు కశ్యామలాంబ సమేత రామలింగేశ్వర దేవస్థానంను సందర్శించి, పునర్నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు పనుల పర్యవేక్షణ తంగిరాల సౌమ్య ఆలయ వంశపారంపర్య చైర్మన్ దేవాదాయ శాఖ అధికారులు ఆలయ వేద పండితులు మరియు కూటమి నేతలతో కలిసి ఆలయ పునరుద్ధరణ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలను, పనుల పురోగతిని పరిశీలించారు రూ. 1 కోటి 30 లక్షల సీజీఫ్ నిధులతో చేపట్టిన ఈ పనులలో ఉపాలయాలు ముఖ మండపం ప్రధాన ఆలయం పునర్నిర్మాణం జరుగుతోంది చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే ఎన్నికలు పూర్తయిన వెంటనే అత్యంత ప్రాధాన్యతనిచ్చి పనులు ప్రారంభించారు పనుల పురోగతిపై వేద పండితులు మరియు అధికారులతో ఆమె చర్చించారు ఉపాలయాల నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందని గర్భాలయంలో అత్యంత జాగ్రత్తగా జరిపించాల్సిన మార్పులు నూతన రాతి ద్వారాల ఏర్పాటు వంటి సున్నితమైన పనుల కోసం నిపుణులను వినియోగిస్తున్నామని అందుకోసం అదనపు సమయం అవసరమవుతుందని అధికారులు వివరించారు చారిత్రక వైభవం పునరుద్ధరణ వేద పండితులు అధికారులు ఈ సందర్భంగా ఆలయ పూర్వ వైభవాన్ని పునరుద్ధరించే ప్రక్రియను వివరించారు శాండ్ బ్లాస్టింగ్ విధానం ద్వారా దశాబ్దాలుగా ఆలయ శిల్పకళా శోభను కప్పివేసిన పాత పెయింట్లు సున్నాన్ని నిపుణుల పర్యవేక్షణలో తొలగిస్తున్నారు దీనివలన అంతరాలయంలోని చారిత్రాత్మకమైన రాతి శిలల సహజమైన శోభ తిరిగి పునరుద్ధరించబడుతుంది పునర్నిర్మాణ పనులు అత్యంత శోభాయమానంగా కళాత్మకంగా సాగుతూ ఆలయానికి మరింత గౌరవం ఆధ్యాత్మిక శోభ చేకూరేలా రూపుదిద్దుకుంటున్నాయని పండితులు తెలిపారు విశేష పూజలు దిశానిర్దేశం అనంతరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆలయంలో నిర్వహించిన విశేష పూజల్లో పాల్గొనగా వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందించారు ఆలయ చైర్మన్ తన సొంత నిధులతో నిర్మిస్తున్న ప్రహరీ



ప్రాకారం పనులు మరియు ఒక దాత ఇచ్చిన స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న ఆఫీసు భవన నిర్మాణాలను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు పనుల తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పనుల నాణ్యతలో రాజీ పడకుండా వీలైనంత వేగంగా పనులను పూర్తి చేసి నందిగామ చరిత్రలో ఈ అద్భుతమైన శైవ క్షేత్రాన్ని నందిగామకు ఒక మణిహారంగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు ఈ సందర్శనలో ఆలయ కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ అధికారులు కూటమి నాయకులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బానోత్ కేస్లీ ని గెలిపిద్దాం

**- అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి**

**- ఎంపీపీగా సర్పంచ్ గా చేసిన అనుభవం ఉన్న కేస్లీ**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11

:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీలో రెండవ విడత ఎన్నికల ప్రచారం రసవత్తంగా కొనసాగుతున్నాయి 2 వ విడత ఎన్నికల ప్రచారం. రుద్రంపూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి, బానోతు కేస్లీ బుధవారం రుద్రంపూర్ గ్రామంలో మార్కెట్ ఏరియా క్లబ్ ఏరియాలలో సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిని భానోత్ కేసరి మాట్లాడుతూ గతంలో మండల ఎంపీపీగా రుద్రంపూర్ సర్పంచ్ గా ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నన్ను గెలిపిస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ రుద్రంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించాలని వారు ప్రజలను కోరినారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోటే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని రుద్రంపూర్ గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరిన సర్పంచ్ అభ్యర్థి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు సర్వీసులు రేషన్ కార్డులు లేని వారికి కొత్తగా రేషన్



కార్డులు ఇల్లు లేని వారికి సొంత ఇంటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నుంచే వచ్చే పథకాలన్నీ అందుతాయని తెలియజేశారు ఈ ప్రచార కార్యక్రమాలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ. ఊకంటి.గోపాలరావు. జనార్దన్ రెడ్డి.వీరబాబు. ఆకునూరిసుప్రియ. ఆకునూరి కనకరాజు. నిమ్మల రాజయ్య. నిమ్మల సాగర్. గుమ్మడి. శ్రీనివాస్ డేవిడ్ కొంకటి సత్తి బాచి మట్టపర్తి రమేష్ మాజీ ఉపసర్పంచ్ షాహిన్ మాజీ ఎంపీటీసీ పరమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ యూత్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు అధికార పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు

# అయ్యప్ప స్వామి పడిపూజకు హాజరైనా జువ్వాడి బ్రదర్స్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11



జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో అవుట్ల లక్ష్మణ్ గురు స్వామి పడి పూజ చేయగా ఈ పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు , నర్సింగరావు సోదరులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణ రావులు హాజరై ప్రత్యేక పూజలు జరిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప స్వామి మాల స్వాములు జువ్వాడి అభిమానులు పాల్గొన్నారు

## జగిత్యాల్ నియోజకవర్గం లో రోడ్డు విస్తరణ పనుల కై కేంద్రమంత్రిని కలిసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి కి గతంలో జగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల రూరల్ మండల్ అనంతారం గ్రామంలోని లో లెవెల్ బ్రిడ్జ్ వల్ల వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడడం, నిత్యం ప్రమాదాలు జరగడం మరియు జగిత్యాల్ అర్బన్ మండల్ అంబారిపేట్ రోడ్డు విస్తరణ మరియు



రైల్వే అండర్ పాస్ పనుల గురించి గతంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి కి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి వినతి పత్రం అందించి రోడ్డు పనుల గురించి వివరించడం జరిగింది. ఈ అభివృద్ధి పనుల నిమిత్తం బుధవారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరి ని కలిసి వారికి వినతి పత్రం అందించగా మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి త్వరగా పనులు చేపడుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ . బోగ శ్రావణి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా జాతీయ మానవ హక్కుల దినోత్సవం.

**- సదస్సులో హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు.**



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 11

సత్తుపల్లి : బహుజన అభ్యుదయ అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు సందర్భంగా సత్తుపల్లి నారాయణ జూనియర్ కళాశాలలో మానవ హక్కులు - చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

కళాశాల ప్రిన్సిపాల్ నవకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. విద్యా హక్కు చట్టాన్ని ఉపయోంచుకొని తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. హ్యూమన్ సొసైటీ నేషనల్ ప్రెసిడెంట్ ఇనపనూరి మహేంద్రనాద్ మాట్లాడుతూ కళాశాలలో చదువుచున్న విద్యార్థినిలు లైంగిక వేధింపులకు గురి అవుచున్నట్లయితే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసి, సంబంధిత వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయవచ్చని తెలిపారు. నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరావు మాట్లాడుతూ విశ్వమానవుల హక్కుల ప్రకటన 1948 డిసెంబర్ 10 జరిగిందని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ ఫలాలను అందిపుచుకొని తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం హ్యూమన్ రైట్స్ సొసైటీ నేషనల్ మహిళా వింగ్ అధ్యక్షురాలు ఆదూరి మణి, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు గోగుల వెంకటేశ్వరావు, ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ పఠాన్ రోషిని ఖాన్ లు బాల్య వివాహాలు, మహిళా హక్కులు, పోక్సో చట్టం మొదలగు వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాన్వీ మినీ స్కర్ట్‌తో గుండె జారి గల్లంతు..!



జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి సంవత్సరాలు గడుస్తోంది. ఇప్పటి వరకు ఆమె నటించిన ఏ ఒక్క సినిమా కమర్షియల్‌గా భారీ విజయాన్ని సొంతం చేసుకోలేదు. వందల కోట్ల వసూళ్లు సాధించిన సినిమాలు కూడా లేవు. హిందీలో ఈమె చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడుతూనే ఉన్నాయి. ఇటీవల కూడా ఈమె నటించిన హోమ్ బౌండ్ సినిమా సైతం ఆశించిన స్థాయిలో అలరించలేదు. సాధారణంగా హీరోయిన్స్ వరుస సినిమాలతో ఫ్లాప్ ను చవిచూస్తే కెరీర్ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. జాన్వీ కపూర్ మాత్రం ఇన్నాళ్లుగా ఫ్లాప్స్ పడుతున్నా కెరీర్‌లో ముందుకు సాగుతూనే ఉంది. బాలీవుడ్‌లో ఏడాదికి కనీసం ఒకటి రెండు సినిమాల చొప్పున విడుదల చేస్తూ వస్తుంది. ఇదే సమయంలో టాలీవుడ్‌లో దేవర సినిమాలో నటించింది, ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా వెంటనే పెద్ది సినిమాలోనూ ఎంపిక అయింది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆ సినిమాలో జాన్వీ నటించడం చాలా స్పెషల్‌గా చెప్పుకోవచ్చు. శ్రీదేవి నట వారసురాలిగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ తనకంటూ ప్రత్యేక గుర్తింపు, గౌరవం దక్కించుకోవడం ద్వారా జాన్వీ కపూర్ ఇండస్ట్రీలో ఉండగలుగుతుంది. సినిమాలు హిట్ కాకున్నా జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో షేర్ చేసే అందమైన ఫోటోలు, వీడియోల కారణంగా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తద్వార జాన్వీ కపూర్ కు ఎప్పటికప్పుడు ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఇండస్ట్రీలో చాలా మంది నటన ప్రతిభ, అదృష్టం, సినిమాలు హిట్ కావడం వల్ల వరుస సినిమాలు చేస్తున్నారు, కానీ జాన్వీ కపూర్ మాత్రం సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా పాపులారిటీ దక్కించుకుని సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతుంది. ఈ విషయాన్ని ఆమె ఫ్యాన్స్ కూడా చాలా మంది ఒప్పుకుంటారు. జాన్వీ కపూర్ హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంది. తాజాగా జాన్వీ కపూర్ మరో వీడియో నెట్టింట వైరల్ అయింది. తాజాగా ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో జాన్వీ కపూర్ ఇలా పొట్టి డ్రెస్‌లో కనిపించింది. వైట్ కలర్ టీ షర్ట్ ధరించి, నడుము కొంత కనిపించే విధంగా చేసి, ఆరెంజ్ కలర్ మినీ స్కర్ట్ ధరించింది. విభిన్నమైన ఆ మినీ స్కర్ట్ వద్ద సన్నని వడ్డానంను సైతం పెట్టడంతో జాన్వీ కపూర్ చూపు తిప్పనివ్వడం లేదు. జాన్వీ కపూర్ ఇంత అందంగా ఉండటం వల్లే ఆమెకు వరుస ఆఫర్లు వస్తున్నాయి అంటున్నారు. ఇప్పటికే జాన్వీ కపూర్ తన అందంతో స్టార్ హీరోయిన్స్‌కి పోటీగా నిలిచింది. ఇప్పుడు ఆమె మరింత అందంగా కనిపిస్తుందని, సినిమాల్లో హిట్స్ పడితే ముందు ముందు బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్స్ లో ముందు వరుసలో నిలిచినా ఆశ్చర్యం లేదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ప్రస్తుతం జాన్వీ కపూర్ పరమ్ సుందరి సినిమా ప్రమోషన్‌లో బిజీగా ఉంది. గత రెండు మూడు వారాలుగా పరమ్ సుందరి కోసం జాన్వీ కపూర్ ఎక్కని గడప లేదు, తొక్కని గడప లేదు అన్నట్లుగా ప్రమోషన్ చేస్తుంది. సిద్దార్థ్ మల్హోత్ర హీరోగా నటించిన పరమ్ సుందరి సినిమాకు ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. పరమ్ సుందరి సినిమాలో ఉన్న భీగీ సారి పాట తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టి అటు మళ్లింది. యూట్యూబ్ ను షేక్ చేసిన ఆ పాట వెండి తెరపై చూస్తామా అని ప్రేక్షకులు అనుమానం వ్యక్తం చేశారు. తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాలో ఆ పాట ఉందని తేలింది. ఆ పాట కారణంగా యూ/ఏ సర్టిఫికెట్‌ను ఇవ్వడం జరిగింది. ఆ పాట ఉంటే ఖచ్చితంగా మంచి ఓపెనింగ్స్ వస్తాయని అంతా విశ్వసిస్తున్నారు.

# ఫాంటసీ అడ్వేంచర్ లో కంప్లీట్ ప్యాకేజీ



హనుమాన్ సినిమా బ్లాక్ బస్టర్ తర్వాత యంగ్ హీరో తేజ సజ్జ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ సినిమా మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. హనుమాన్ సినిమా బ్లాక్ బస్టర్ తర్వాత యంగ్ హీరో తేజ సజ్జ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ సినిమా మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమా ట్రైలర్ ను మేకర్స్ ఇవాళ రిలీజ్ చేశారు. విజువల్ వండర్స్, యాక్షన్ సీన్స్ తో ఉన్న ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ సినిమా సెప్టెంబర్ 12న విడుదల కానుంది. అయితే వరుస రెండు సినిమాలు పాన్‌ఇండియా రేంజ్ లో సినిమాలు చేయడంతో తేజను పాన్‌ఇండియా స్టార్ అని పిలుస్తున్నారు. దీనిపై తేజ స్పందించాడు. నన్ను పాన్‌ఇండియా హీరో అని పిలుస్తున్నారు. కానీ నేను దానిని అలా చూడను. నేను ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల కోసం సినిమాలు తీస్తున్నాను. నా సినిమాలు పాన్‌ఇండియా లెవెల్ లో ఆడితే సంతోషమే. అంతకుమించి నాకు సంతోషాన్నిచ్చేది ఏదీ లేదు. హనుమాన్ సినిమా విడుదలకు ముందే మిరాయ్ సినిమాకి కమిట్ అయిన తేజ, ఈరోజు కూడా ఈ సినిమా చేయాలని ఎంచుకుంటానని, ఇది గొప్ప ప్రాజెక్ట్ అని అన్నాడు. భవిష్యత్తులో దర్శకుడు కార్తీక్ తో మళ్ళీ కలిసి పని చేయాలనుకుంటున్నట్లు వ్యక్తం చేశాడు. అలాగే తేజ తన నిర్మాత విశ్వ ప్రసాద్, సహనటులు మనోజ్ మంచు, శ్రియ శరణ్, జగపతి బాబులను కూడా ప్రశంసించారు. ఇందులో అశోకం వంటి అంశాలు, రహస్యాలతో నిండిన పుస్తకాలు, వాటిని రక్షించడానికి హీరో చేసిన సాహసోపేత జర్నీ మరెన్నో ఉన్నాయి. ఒక కొడుకు తన తల్లి కోరికను నెరవేర్చడానికి ఎంత దూరం వెళ్తాడు అనేది సినిమా స్టోరీ. అలాగే మిరాయ్ అనేది ఫాంటసీ, యాక్షన్, సాహసం, భావోద్వేగం, ఎలివేషన్, భక్తి అంశాలతో కూడిన పూర్తి ఎంటర్టైన్ మెంట్ ప్యాకేజీ అని అన్నాడు. అయితే సినిమా సెప్టెంబర్ 05న రిలీజ్ కావాల్సి ఉంది. అయితే సినిమా 12కు వాయిదా పడింది. టీజర్ తోనే హైప్ క్రియేట్ అయ్యింది. ఈసినిమా ఇంకా ట్రైలర్ తో మరింత అంచనాలు పెంచేసింది. ఇందులో స్టార్ హీరో మంచు మనోజ్ విలన్ గా కనిపించనున్నారు. ఆయన రోల్ కూడా మంచి స్కోప్ ఉన్నట్లే కనిపిస్తుంది. సీనియర్ నటులు శ్రియా శరణ్, జగపతి బాబు కూడా ఆయా పాత్రల్లో కనిపించనున్నారు.

# అయ్యప్ప మాలలో చరణ్ షూటింగ్ ఇదే తొలిసారా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అయ్యప్ప స్వామికి గొప్ప భక్తుడు. ఏటా అయ్యప్ప మాల వేయడం పరిపాటే. ఏడాదిలో రెండుసార్లు అయినా మాల వేస్తుంటారు. అంతకు ముందు చిరంజీవి కూడా ఇలాగే అయ్యప్ప మాల ధరించేవారు. ఇప్పుడు ఆయన స్థానంలో చరణ్ ఎక్కువగా మాలలో కనిపిస్తున్నారు. ఎంతో నియమ నిష్టలతో చరణ్ అయ్య దీక్ష చేస్తుంటారు. మాలలో ఉన్నంత కాలం దేవుడిపై మనసు లగ్నం చేయడం అన్నది ఎంతో అద్భుతంగా ఉటుందన్నది? చరణ్ అభిప్రాయం.తన షెడ్యూల్ ఎంత బిజీగా ఉన్నా? ఏడాదిలో రెండు సార్లు మాల ధరిస్తుంటారు. ఓసారి మాత్రం తప్ప కుండా కేరళలోనే మాల విసర్జన చేస్తుంటారు. మరోసారి తనకు అందుబాటులో ఉన్న దేవాలయంలో మాల విసర్జన చేస్తుంటారు. ప్రస్తుతం చరణ్ మాలలో ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే మాలలో ఉన్న ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. -పెద్ది- షూటింగ్ ముమ్మరంగా జరుగుతోన్న సమయంలో చరణ్ మాలలో కనిపించడం కాస్త షాకింగ్ అనిపించినా? తప్పని దీక్ష కాబట్టి అడ్జస్ట్ అవ్వాల్సిందే.అయితే ఓ సినిమా షూటింగ్ దశలో ఉండగా మాల వేడయం అన్నది ఇదే తొలిసారి అని అభిమానులు అంటున్నారు. చరణ్ గతంలోనూ చాలాసార్లు మాల వేసారు. కానీ సినిమాలు రిలీజ్ అనంతరమో...కొత్త ప్రాజెక్ట్ లు మొదలవుతాయి అన్నప్పుడో? లేక చరణ్ అవసరం లేకుండా టీమ్ ఉన్న సందర్భంలో తప్ప! ఇలా షూటింగ్ జరుగుతోన్న సమయంలో మాల వేయలేదన్నది అభిమానుల మాటగా తెరపైకి వస్తోంది. ప్రస్తుతం పెద్ది షూటింగ్ మళ్లీ మైసూర్ లో ప్లాన్ చేస్తున్నారు. అక్కడ నెల రోజుల పాటు షూటింగ్ జరగనుంది. అంతకుముందు ఓ సాంగ్ కూడా అక్కడే చిత్రీకరించనున్నారు. చరణ్ మాలలో ఉన్న షూటింగ్ పాల్గొనడానికి రెడీ అవుతున్నారుట. దీంతో మాలలో షూట్ కి హాజరవ్వడం చరణ్ కి కూడా కొత్త అనుభవమే. అక్కడి షెడ్యూల్ అనంతరం హైదరాబాద్ లో కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. తొలి షెడ్యూల్ మైసూర్ లోనే ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఆ షెడ్యూల్ కి సంబంధించిన కంటున్యూషన్ సన్నివేశాలే త్వరలో చిత్రీకరించనున్నారని తెలిసింది. పెద్ది విజయం రామ్ చరణ్‌కి కీలకం. -ఆర్ ఆర్ ఆర్ విజయం తర్వాత భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన గేమ్ ఛేంజర్ ఫ్లాప్ తో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. ఆ లెక్కలు సరి చేయాలంటే పెద్ది రూపంలో విజయం తప్పనిసరి. ఈప్రాజెక్ట్ పై రామ్ చరణ్ చాలా ఆశలు పెట్టుకున్నారు.

# నయనతారలా స్వీటీ మారిపోతుందా?



లేడీ సూపర్ స్టార్ నయనతార సినిమా ప్రచారానికి హాజరు కాదన్న సంగతి తెలిసిందే. సినిమాలో తన పోర్షన్ షూటింగ్ పూర్తి చేయడం వరకే. ఆ తర్వాత సినిమాకు సంబంధించి ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనదు. కనీసం సోషల్ మీడియాలో కూడా తాను నటించిన సినిమా గురించి ట్వీట్ కూడా వేయదు. ప్రచారం కోసం అదనంగా పారితోషికం చెల్లిస్తామన్నా? అందుకు అంగీకరించదు. ఎన్నికోట్లు ఇచ్చినా ప్రచారానికి మాత్రం నో చెబుతుంది. అది ఎంత పెద్దస్టార్ సినిమా అయినా..ఎన్ని కోట్ల బడ్జెట్ చిత్రమైనా సరే నయన్ నుంచి నో అనే సమాధానం వస్తుంది.మరి ఇదే రూట్ లో స్వీట్ అనుష్క కూడా ప్రయాణం మొదలు పెడుతోందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. అనుష్క ప్రధాన పాత్రలో ఘాటీ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే నెలలోనే రిలీజ్ కు రెడీ అవుతుంది. రిలీజ్ కి ఇంకా పది రోజులే సమయం ఉంది. కానీ ఈ సినిమా ప్రచారంలో అనుష్క ఎక్కడా కనిపించలేదు. నిర్మాతలు....ఇతర నటీనటులు ప్రచారం చేసుకోవడం తప్ప స్వీటీ అడ్రస్ మాత్రం లేదు. ఎందుకిలా అంటే? అదంతా తన వ్యక్తిగత ఇష్టంగానే నిర్మాత చెప్పుకొచ్చారు.ప్రచార పరంగా తనను ఎంత మాత్రం ఇబ్బంది పెట్టలేదని..ప్రచారానికి రాను అన్న విషయాన్ని అనుష్క తమకు ముందే చెప్పిందని తెలిపారు. అందుకు అంగీకరించే తాము సినిమా చేసినట్లు నిర్మాత మాటల్ని బట్టి క్లారిటీ వస్తుంది. సాధారణంగా అనుష్క ఎలాంటి సినిమా చేసినా ఆ సినిమా ప్రచారంలో ముందుం టంది. అందులోనూ క్రిష్ సినిమా అంటే ఇంకా చనువుగా మూవ్ అవుతుంది. కానీ 'ఘాటీ' విషయంలో మాత్రం డిస్టెన్స్ మెయింటెన్ చేస్తుంది. మరి ఈ గ్యాప్ అన్నది -ఘాటీ- కోసమేనా? లేక ప్రతీ సినిమా విషయంలో ఇదే రూల్ పర్తిస్తుందా? అన్నది స్వీటీ నుంచి క్లారిటీ రావాలి.'ఘాటీ' ప్రచారం లో అనుష్క కనిపించకపోయే సరికి ఈమె కూడా నయన తారలా నిర్ణయాలు తీసుకుంటుందా? అంటూ సోషల్ మీడియాలో కొత్త ప్రచారం ఊపందుకుంది. ఇం కొంత మంది వ్యక్తిగత కారణాలుగా ప్రచారానికి హాజరు కాలేదని...కేవలం ఈ సినిమా ప్రచారానికే దూరంగా ఉంటుందని అంటున్నారు. మరి ఏది నిజం? ఎవరు నిజం అన్నది? స్వీటీ బయటకు వస్తే గానీ క్లారిటీ రాదు. ప్రస్తుతం అనుష్క ఘాటీతో పాటు, మాలీవుడ్ లో కూడా ఓ చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే.


# డ్యూడ్ అంటున్న ప్రదీప్ రంగనాథన్.. ఫస్ట్ సాంగ్ రిలీజ్!




ప్రముఖ కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ ఇప్పుడు హీరోగా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రముఖ కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ ఇప్పుడు హీరోగా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ పోలికలతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈయన.. ఇప్పుడు ఆయన లాగే ప్రేక్షకుల మన్ననలు అందుకుంటూ ఇండస్ట్రీలో నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి ఈయన తాజాగా నటిస్తున్న మరో కొత్త చిత్రం డ్యూడ్. ప్రముఖ టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ప్రేమలు' సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకున్న మమితా బైజు ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది.డ్యూడ్ మూవీ నుండి ఫస్ట్ సాంగ్ రిలీజ్.. కీర్తి స్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి.. సాయి అభ్యంకర్ సంగీత దర్శకుడిగా పనిచేస్తున్నారు. స్వీయ సంగీత దర్శకత్వంలో సాయి అభ్యంకర్ పాడిన "భూమ్ భూమ్" వీడియో సాంగ్ ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ పాటకు సానపాటి భరద్వాజ్ పాత్రుడు సాహిత్యం అందించారు. దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలోనే ఫస్ట్ సాంగ్ రిలీజ్ చేశారు. కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో ఈ సాంగ్ చిత్రీకరించినట్లు తెలుస్తోంది. డ్యూడ్ సినిమా విశేషాలు.. డ్యూడ్ సినిమా విషయానికి వస్తే.. రొమాంటిక్ యాక్షన్ కామెడీ చిత్రంగా రాబోతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ , మమితా బైజు ప్రధాన పాత్రలో వస్తున్న ఈ సినిమాలో వీరితోపాటు ఆర్.శరత్ కుమార్, హృదు హరూన్ , రోహిణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇకపోతే కీర్తి స్వరన్ తొలి దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం మైత్రి మూవీ మేకర్స్ వారికి రెండవ తమిళ నిర్మాణం కావడం గమనార్హం. ఇదిలా ఉండగా ఈ సినిమా దీపావళి సందర్భంగా రానున్న బైసన్ మూవీతో పోటీ పడబోతోంది. అటు తమిల్ తో పాటు తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది. అటు ఈ సినిమా తమిళ్ హక్కులను రోమియో పిక్చర్స్ సొంతం చేసుకోగా.. ఓవర్సీస్ హక్కులను ప్రత్యంగిరా సినిమాస్ వారు దక్కించుకున్నారు. థియేటర్ రన్ పూర్తయిన తర్వాత ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సుమారుగా రూ.25 కోట్లకు ఈ సినిమా ఓటీటీ హక్కులను కొనుగోలు చేసింది. అటు శాటిలైట్ హక్కులను జీ తమిళ్ సొంతం చేసుకున్నట్లు సమాచారం. ప్రదీప్ రంగనాథన్ సినిమాలు.. ప్రదీప్ రంగనాథన్ విషయానికి వస్తే.. నటుడిగా, దర్శకుడిగా, యూట్యూబర్ గా, నిర్మాతగా కూడా పేరు సొంతం చేసుకున్న ప్రదీప్ రంగనాథన్.. 2019లో వచ్చిన కోమాలి సినిమాతో దర్శకుడిగా సినీ రంగ ప్రవేశం చేశారు. 2022లో లవ్ టు డే సినిమాతో నటుడిగా అరంగేట్రం చేశారు. ఆ తర్వాత వచ్చిన డ్రాగన్ సినిమా కూడా మంచి విజయం అందుకుంది.

# రాజా సాబ్ మీదే ఆ ఇద్దరి హోప్స్..?

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్ గా నటించింది. రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమాను మారుతి చాలా పెద్ద ప్లానింగ్ తోనే చేస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్ గా నటించింది. సినిమా టీజర్ లోనే ఈ ఇద్దరి పాత్రలను ఇంట్రడ్యూస్ చేశాడు మారుతి. సో తప్పకుండా ఈ ఇద్దరికి సినిమాలో మంచి రోల్స్ పడినట్టు ఉన్నాయి. రెబల్ స్టార్ ప్రభాస్ తో ఛాన్స్ కాబట్టి కచ్చితంగా ఈ ఇద్దరికి మంచి ఛాన్స్ ఉంటుంది. ప్యాకేజీ రాజా సాబ్ తోనే అమ్మడు హిట్ టార్గెట్.. ఐతే నిధి అగర్వాల్ విషయానికి వస్తే ఈమధ్యనే హరి హర వీరమల్లు సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో తన రోల్ లెంగ్త్ ఎలా ఉన్నా ఉన్నంతలో ఓకే అనిపించింది. ఐతే రాజా సాబ్ తోనే అమ్మడు హిట్ టార్గెట్ పెట్టుకుంది. హరి హర వీరమల్లు ప్రమోషన్స్ టైం లో నిధి చాలా కష్టపడింది. మరి ప్రభాస్ రాజా సాబ్ కోసం కూడా అదే తరహాలో ప్రమోషన్స్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. ఐతే ప్రభాస్ రాజా సాబ్ తో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తుంది అమ్మడు. ఇక మలయాళ భామ మాళవిక మోహనన్ ని చూస్తే.. ఇప్పటికే తమిళ్, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తుంది అమ్మడు. ఐతే తెలుగులో తనకు ఇదే తొలి సినిమా.. ఈ సినిమాతో అమ్మడు తెలుగు ఆడియన్స్ ని మెప్పించాలని చూస్తుంది. సినిమాలే కాదు ఫోటో షూట్స్ తో కూడా మెప్పిస్తున్న మాళవిక మోహనన్ రాజా సాబ్ హిట్ పడితే మాత్రం తెలుగులో మరిన్ని ఛాన్స్ లు రాబట్టుకుంటుంది. మ్యూజిక్ కూడా నంథింగ్ స్పెషల్.. నిధి అగర్వాల్, మాళవిక ఈ ఇద్దరు కూడా రాజా సాబ్ తో తమ లక్ టెస్ట్ చేసుకోవాలని చూస్తున్నారు. ఈ ఇద్దరు అందాల భామలు కూడా ఈ సినిమా మీదే హోప్స్ పెట్టుకున్నారు. మరి మారుతి ఈ ఇద్దరిని ఎలా ప్లాన్ చేశాడో చూడాలి. రాజా సాబ్ సినిమా నిన్నటిదాకా డిసెంబర్ 5కి రిలీజ్ అని చెప్పగా లేటెస్ట్ గా సినిమాను సంక్రాంతి బరిలో దించుతున్నట్టు అనౌన్స్ చేశారు మేకర్స్. రాజా సాబ్ సినిమాకు థమన్ ఇస్తున్న మ్యూజిక్ కూడా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుంది. తప్పకుండా ఈ మూవీపై థమన్ కూడా తన మార్క్ సెట్ చేస్తాడని చెప్పొచ్చు. రాజా సాబ్ సినిమా 2026 సంక్రాంతికి మెగాస్టార్ మన శంకర వరప్రసాద్ తో పాటుగా మరో రెండు సినిమాలతో పోటీ పడుతుంది.




PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com

ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 12-12-2025 సంపుటి : 1 సంచిక :176 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## గోల్డ్ కార్డ్ స్కీమ్‌ను ప్రకటించిన డోనాల్డ్ ట్రంప్..!

అమెరికా-వెనిజులా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి.

ఈ క్రమంలో వెనిజులా తీరంలో భారీ చమురు ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.



అమెరికా-వెనిజులా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో వెనిజులా తీరంలో భారీ చమురు ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అధ్యక్షుడు మిగతా 2లో

## నడి సముద్రంలో వెనెజువెలా ట్యాంకర్ సీజ్

హెలికాప్టర్ లో వెళ్లి ఆయిల్ షిప్ పై దిగిన అమెరికా సైనికులు

వెనెజువెలా నుంచి క్యూబాకు వెళుతున్న షిప్



వెనెజువెలా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. పదవి నుంచి దిగిపోవాలని వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మధురోను ఇప్పటికే హెచ్చరించిన ట్రంప్.. ఇటీవల కరీబియన్ సముద్రంలో మిగతా 2లో

## పోలీసులను అడ్డుపెట్టుకుని మా నేతలను నిర్బంధించారు'

కోటి సంతకాల ఉద్యమం.. కోటి మంది గుండె చప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియంతలా పాలన చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడుతున్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని తమ నేతలను నిర్బంధిస్తున్నారన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సంఘీభావం తెలిపేందుకు వెళ్తుంటే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు.



నరసరావుపేట: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియంతలా పాలన చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేతలు మండి పడుతున్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని తమ నేతలను నిర్భందిస్తున్నారన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సంఘీభావం తెలిపేందుకు వెళ్తుంటే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. జంట హత్యల కేసులో పిన్నెల్లిని ఇరికించాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జంట హత్యల కేసులో టీడీపీ నేతలు ఉన్నారని ఎస్పీనే చెప్పారనే సంగతిని మాజీ మంత్రి విడదల రజిని గుర్తు చేశారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టేది లేదు.. ప్రతి ఒక్కరి సంగతి తేల్చుతామని హెచ్చరించారు. మిగతా 2లో

## గ్రామ శుభ్రతకు పని చేసేవారిని జీతాలకు ఇబ్బంది పెడితే ఎట్లా

పల్లెలె దేశానికి వెన్నుముక అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖల అధికారులు, సిబ్బందితో మాటా మంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

పల్లెల కోసమే తాను పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా అని తెలిపారు.

సర్పంచ్ లే గెలిచిన తరువాత మాట వినడం లేదన్నారు.

సర్పంచ్ లే బాధ్యతారాహిత్యంగా ఉంటే ఎమ్మెల్సీలు, మంత్రులు వారి మాట ఎలా వింటారు? అని ప్రశ్నించారు.

పని చేయకపోతే ఓ సమస్య.. చేస్తే మరో సమస్య అన్నట్లుగా పరిస్థితి నెలకొందన్నారు.

అందుకే తనకు ఉద్యోగులపై సానుకూల భావన ఉందన్నారు.

పంచాయితీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదని అనిపించిదన్నారు.

- పల్లెలె దేశానికి వెన్నుముక
- పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది
- సంస్కరణలు తీసుకొచ్చాం
- క్లస్టర్ వ్యవస్థ రద్దు చేశాం



రాజకీయాల్లో కూడా మార్పులు రావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వాస్తవమేనన్నారు. సదుద్దేశంతో మేము చేసిన పనిని మీరు ప్రజా సంక్షేమ ఫలాల రూపంలో ప్రతిఫలంగా అందించాలని ప్రమోషన్ పొందిన ఉద్యోగులకు సూచించారు.

పల్లెలె దేశానికి వెన్నుముక అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖల అధికారులు, సిబ్బందితో మాటా మంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పల్లెల కోసమే తాను పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా అని తెలిపారు. సర్పంచ్ లే గెలిచిన తరువాత మాట వినడం లేదన్నారు. సర్పంచ్ లే బాధ్యతా రాహిత్యంగా ఉంటే ఎమ్మెల్సీలు, మంత్రులు వారి మాట ఎలా వింటారు? అని ప్రశ్నించారు. పని చేయకపోతే ఓ సమస్య.. చేస్తే మరో సమస్య అన్నట్లుగా పరిస్థితి నెలకొందన్నారు. వెంకటకృష, శశిభూషణ్ కుమార్, కృష?తేజ వంటి అధికారుల మిగతా 2లో

## 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు.. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి



- చంద్రబాబు, లోకేశ్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ
- రాష్ట్రంలో 26 లక్షల ఉద్యోగావకాశాల కల్పన
- పెట్టుబడుల ఆకర్షణలో నారా లోకేశ్ ది కీలకపాత్ర అని కాలవ వెల్లడి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా 26 లక్షల ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షత, మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## ఎఐ, క్వాంటమ్ వంటి భవిష్యత్ సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది

మా రాష్ట్రంలో పెట్టుబుడులు పెట్టండి

రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా కెనడాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది.

కెనడా - ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ విక్టర్ థామస్ తో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.



రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా కెనడాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. కెనడా - ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ విక్టర్ థామస్ తో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. మిగతా 2లో

## 'కూటమి నేతలు తప్పు చేసి.. వైఎస్సార్‌సీపీపై బురదజల్లుతారా?'

"వైఎస్ జగన్‌ను దెబ్బతీయడానికి తిరుమలను వాడుకుంటున్నారు

కూటమి వచ్చాక తిరుమలలో అనేక ఘోరాలు జరిగాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు.

ఒక ప్రణాళిక ప్రకారం వైఎస్ జగన్‌పై కూటమి దాడి చేస్తోందన్నారు.



కూటమి వచ్చాక తిరుమలలో అనేక ఘోరాలు జరిగాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన మీడియా మిగతా 2లో

## కూటమి ప్రభుత్వంపై ఆర్కే రోజా తీవ్ర విమర్శలు



- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.
- ఇటువంటి ప్రజా పోరాటాన్ని మొట్టమొదటి సారిగా రాష్ట్రం చూస్తోందని రోజా అన్నారు.

వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా కూటమి ప్రభుత్వంపై మిగతా 2లో

## పట్టుకు తిరగడం కాదు.. రాజ్యాంగాన్ని ఒకసారి చదవండి



- రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని తిరగడం కాదని, దానిని ఓసారి చదివితే అందులో ఏముందో తెలుస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హితవు పలికారు.
- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై లోక్‌సభలో రాహుల్‌గాంధీ మాట్లాడిన మాటలు హాస్యాస్పదమన్నారు.

రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని తిరగడం కాదని, దానిని ఓసారి చదివితే అందులో ఏముందో తెలుస్తుందని మిగతా 2లో

## మిస్ ఈకో ఇంటర్నేషనల్ ఇండియా 2025 విజేతగా షేక్ రీమా

2026 అంతర్జాతీయ వేదికపై ప్రతిభను చూపునన్న షేక్ రీమా





ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా సుండుపల్లి నుంచి ప్రపంచ వేదికపై అసాధారణ ప్రతిభ చూపడానికి స్త్రీశక్తి ప్రతిరూపంగా షేక్ రీమా.జైపూర్ లో నిర్వహించిన గ్రాండ్ ఫినాలేలో మిస్ ఈకో ఇంటర్నేషనల్ ఇండియా 2005 విజేతగా నిలిచి అద్భుత ప్రదర్శన తో కిరీటం అందుకొని 2026వ సంవత్సరంలో అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ ప్రతినిధిగా వ్యవహరించునున్నారు. ఈమె గురించి చెప్పాలంటే సుండుపల్లి మండలానికి చెందిన షేక్ జాహుద్ భాష, షేక్ షాహినా దంపతుల రెండో సంతానమే షేక్ రిమా. ఆమె అన్న షేక్ మసుద్ భాష ప్రేమ ప్రోత్సాహంతో రీమా ఇంతటి స్థాయికి చేరడానికి ఒక కారణంగా చెప్పుకోవచ్చు. తండ్రి తండ్రులకు ప్రేమతో పాటు అన్న ప్రోత్సాహంతో ఆ విజయానికి ఆశ్రయం గా మారాయి. రీమా మోడలింగ్ లో మెరుగు క్రీడల్లో శక్తి, నృత్యంలో నైపుణ్యం అన్ని రంగాలలో రీమా చూపుతున్న బహుముఖ ప్రతిభ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది. పత్రికా ముఖంగా షేక్ రీమా మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో భారతీయ ప్రతిభను ప్రపంచ వేదికపై చూపించినందుకు దృఢ సంకల్పంతో ఉన్నానని, నేను జన్మించిన ఊరైన సుండుపల్లి,నా రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్, నా దేశం గర్వపడేలా ప్రతిభ చూపించి 2026 లో భారత పేరును ప్రపంచ వేదికపై ప్రకాశింపచేస్తాను అని తెలిపారు.

## రాష్ట్రంలో హత్యలు మళ్లీ మొదలయ్యాయి



- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హత్యలు ప్రారంభమయ్యాయన్న జగదీశ్ రెడ్డి
- సూర్యాపేటలో హత్యకు గురైన మల్లయ్య కుటుంబానికి పరామర్శ
- మల్లయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మళ్లీ హత్యల సంస్కృతి మొదలైందని మాజీ మంత్రి, మిగతా 2లో

## గోల్డ్ కార్డ్ స్కీమ్‌ను ప్రకటించిన డోనాల్డ్ ట్రంప్..!

డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న ట్యాంకర్లలో ఇదే అతిపెద్దదని ఆయన పేర్కొన్నారు. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగంగా యూఎస్ ఈ చర్యలు తీసుకున్నట్లుగా భావిస్తున్నారు. నేవీ మద్దతుతో యూఎస్ కోస్ట్‌గార్డ్ ఈ ఆపరేషన్‌ను నిర్వహించింది. ఈ స్వాధీనానికి ఒక రోజు ముందు యూఎస్ దళాలు వెనిజులా గల్ఫ్ మీదుగా ఫైటర్ జెట్స్‌ను తిప్పింది. ఇటీవల యూఎస్ జెట్లు అంత దగ్గరగా వెళ్లడం ఇదేనని సమాచారం. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో అమెరికా తన సైనిక ఉనికిని పెంచుకుంటూ వస్తున్నది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌లపై అనేక దాడులను యూఎస్ చేపట్టింది. రాబోయే రోజుల్లో మరిన్ని చర్యలు తీసుకోవడం చూడొచ్చని ట్రంప్ పేర్కొన్నారు. త్వరలోనే భూతల దాడులు జరగవచ్చన్నారు. అయితే, ఎప్పుడు.. ఎక్కడ దాడులు నిర్వహిస్తారన్న విషయాన్ని మాత్రం చెప్పలేదు. ఇటీవల చర్చల సందర్భంగా చమురు కంపెనీ చెవ్రాన్‌పై వెనిజులాలో చమురు ఉత్పత్తి, ఎగుమతులను తిరిగి ప్రారంభించేందుకు అమెరికా అనుమతి ఇచ్చింది. ఇది మదురో ప్రభుత్వానికి ఆర్థికంగా ఊరట కలిగించింది. మరో వైపు ట్రంప్ బుధవారం ట్రంప్ గోల్డ్ కార్డ్‌పై కీలక ప్రకటన చేశారు. వెబ్‌సైట్ కొద్ది నిమిషాల్లోనే అందుబాటులోకి వస్తుందని.. కార్డ్ ద్వారా సేకరించిన సొత్తు అంతా అమెరికా ప్రభుత్వానికి వెళుందన్నారు. ఇది గ్రీన్ కార్డ్ లాంటిదేనని.. దాంతో ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈ కార్డు ద్వారా ప్రతిభావంతులైన విదేశీ విద్యార్థులు, నిపుణులను అమెరికన్ కంపెనీలు నిలుపుకోగలవన్నారు. భారత్, చైనా, ఫ్రాన్స్ నుంచి వెళ్లే ప్రతిభావంతులైన వ్యక్తులు డిగ్రీ పూర్తి చేసిన తర్వాత తిరిగి స్వదేశానికి రావాల్సిన పరిస్థితి ఉండగా.. గోల్డ్‌కార్డ్ ఈ సమస్యకు పరిష్కారం చూపుతుందని పేర్కొంటున్నారు. బడా కంపెనీలు.. ముఖ్యంగా ఆపిల్ చాలాకాలంగా ఈ సమస్యపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని ట్రంప్ పేర్కొన్నారు. గోల్డ్ కార్డ్ కంపెనీలు అర్హత కలిగిన వ్యక్తులను నియమించుకోవడానికి సహాయపడడంతో పాటు ప్రభుత్వానికి బిలియన్ల డాలర్ల ఆదాయాన్ని తీసుకువస్తుందని.. ఇదంతా నేరుగా యూఎస్ ఖజానాకు వెళ్తుందన్నారు.

## నడి సముద్రంలో వెనెజువెలా ట్యాంకర్ సీజ్

యుద్ధ నౌకలను మోహరించారు. డ్రగ్ స్మగ్లర్లకు వంత పాడుతున్నారని మధురోపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇటీవల పలు డ్రగ్ స్మగ్లింగ్ బోట్లను అమెరికా సైన్యం సముద్రంలోనే పేల్చివేసింది. ఈ క్రమంలో తాజాగా వెనెజువెలా ఆయిల్ ట్యాంకర్ షిప్ ను అమెరికా సైన్యం సీజ్ చేసింది. వెనెజువెలా తీరం నుంచి క్యూబాకు బయలుదేరిన ఈ భారీ షిప్ ను అమెరికా సైనికులు తమ అధీనంలోకి తీసుకున్నారు. హెలికాప్టర్ లో వెళ్లి షిప్ పై దిగిన సైనికులు.. ఆయుధాలతో షిప్ సిబ్బందిని చుట్టుముట్టిన వీడియోను అమెరికా మీడియాకు విడుదల చేసింది. ఈ విషయంపై ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటిలో ఇదే అతిపెద్ద ఆయిల్ ట్యాంకర్ అని చెప్పారు. ఇకముందు కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతాయి, మీరు చూస్తారంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా వెనెజువెలా ప్రతిపక్ష నేత, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మరియా కొరినా మచాడోపై ఆ దేశ అధ్యక్షుడు మధురో విధించిన ఆంక్షలను మీడియా ట్రంప్ వద్ద ప్రస్తావించింది. ఈ నెల 10న నార్వే రాజధాని ఓస్లోలో నోబెల్ బహుమతి ప్రదానోత్సవానికి మచాడో హాజరైతే ఆమెను అరెస్టు చేస్తామని మధురో హెచ్చరించారు. దీంతో ఆమె బహుమతి ప్రదానోత్సవానికి హాజరు కాలేదు. మచాడో తరఫున ఆమె కూతురు నోబెల్ బహుమతి అందుకున్నారు. అయితే, మచాడో నార్వేకు వెళ్లారని సమాచారం. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. మచాడో అరెస్టవుతారని తాను భావించడం లేదని, ఆమె అరెస్టు కావడం తనకు నచ్చదని వ్యాఖ్యానించారు.

## 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు.. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో దేశ, విదేశీ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకొస్తున్నాయి. చంద్రబాబు ఆర్థిక శాస్త్రంలో నిష్ణాతులు కాగా, ఆయన అనుభవం రాష్ట్రానికి శ్రీరామరక్షగా మారింది. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సైతం పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాదిన్నర కాలంలోనే రూ.25 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు జరిగాయి. అనేక పరిశ్రమల పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 26 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది" అని వివరించారు.

పెట్టుబడుల ఆకర్షణలో లోకేశ్ కృషి అమోఘం

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారా లోకేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారని కాలవ కొనియాడారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగా లోకేశ్ విద్యాశాఖలో సంస్కరణలు తెస్తూనే, పారిశ్రామికవేత్తలను కలిసేందుకు ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వారికి వివరిస్తూ, వారిలో భరోసా కల్పిస్తున్నారు. ఆయన కృషితోనే విశాఖ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలుస్తున్నాయి" అని తెలిపారు.

## కూటమి ప్రభుత్వంపై ఆర్కే రోజా తీవ్ర విమర్శలు

తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కోటీ సంతకాల ఉద్యమం గురించి మాట్లాడుతూ ఇటువంటి ప్రజా పోరాటాన్ని మొట్టమొదటి సారిగా రాష్ట్రం చూస్తోందని రోజా అన్నారు. కూటమి ప్రభుత్వం నియంతృత్వ పాలన, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు కొనసాగిస్తోందని ఆరోపించారు. అందుకే వాటిని అడ్డుకునేందుకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు ఈ పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ప్రజల్లో అసహనం పెరిగిపోతుందని, ఇది తిరుగుబాటుకు నాందిగా మారిందని రోజా వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తైనా కూటమి ప్రభుత్వం ఏ మాత్రం అభివృద్ధి తీసుకురాలేదు. అందుకే ప్రజలు విసుగుతో సంతకాల ఉద్యమానికి ముందుకొస్తున్నారు. ఎన్నికలకు ముందు పోర్టులు, మెడికల్ కాలేజీలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన కూటమి నేతలు, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం దోచుకోవడం దాచుకోవడమే వారి పనిగా చేసుకుంటున్నారని రోజా విమర్శించారు. జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలలో 7 పూర్తయ్యాయి. మిగతావి ప్రారంభ దశలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం కావాలనే వాటిని నిలిపివేసిందని రోజా ఆరోపించారు.

## రాష్ట్రంలో హత్యలు మళ్లీ మొదలయ్యాయి

బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆయన మండిపడ్డారు. సూర్యాపేటలో హత్యకు గురైన మల్లయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరు నెలల క్రితం కూడా కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాలతో ఓ హత్య జరిగిందని, పోలీసుల నిర్లక్ష్యంపై తాను అప్పుడే హెచ్చరించానని జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. అయినా వారి వైఖరిలో మార్పు రాకపోవడం వల్లే ఇప్పుడు మరో హత్య జరిగిందని విమర్శించారు. గతంలో ఈ గడ్డపై కాంగ్రెస్ నేతలు హత్యలు చేసేవారని, తాము పదేళ్ల పాలనలో ఆ సంస్కృతిని రూపుమాపితే, కాంగ్రెస్ మళ్లీ దానిని తిరిగి తీసుకొచ్చిందని ఆరోపించారు. హత్యకు గురైన మల్లయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు కేటీఆర్ రావాలనుకున్నారని, అయితే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్తతలు పెరగకూడదనే ఉద్దేశంతో ఆయన పర్యటనను వాయిదా వేసుకోవాలని తామే కోరినట్లు తెలిపారు.

## పట్టుకు తిరగడం కాదు.. రాజ్యాంగాన్ని ఒకసారి చదవండి

కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హితవు పలికారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై లోక్‌సభలో రాహుల్‌గాంధీ మాట్లాడిన మాటలు హాస్యాస్పదమన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ నాయకులకు ఎన్నికల వ్యవస్థపై కనీస అవగాహన లేదని రాహుల్‌గాంధీ మాటలతో మరోసారి నిరూపితమైందని విమర్శించారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సంస్కరించేందుకు ఎస్ఐఆర్ అవసరమనే విషయాన్ని రాహుల్‌గాంధీ తెలుసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా తప్పులతడకగా ఉందని ఒకపక్క ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు చేయడం, మరోపక్క ఆ తప్పులను సరిదిద్దేందుకు ప్రభుత్వం చేపట్టిన సవరణను విమర్శించడం రాహుల్‌గాంధీ రెండు నాలుకల ధోరణికి, వితండవాదానికి, అవగాహనారాహిత్యానికి అద్దం పడుతుందని మండిపడ్డారు.

## పిన్నెల్లి సోదరులకు 14 రోజుల రిమాండ్

జంట హత్యల కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి మాచర్ల కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారిద్దరూ గురువారం మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట లొంగిపోయారు. విచారణ అనంతరం న్యాయమూర్తి వారికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిందితులను నెల్లూరు జిల్లా జైలుకు తరలించనున్నారు. ఈ ఏడాది మే 24న మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో టీడీపీ నేతలు జవ్విశెట్టి వెంకటేశ్వరరావు, జవ్విశెట్టి కోటేశ్వరరావు హత్యకు గురయ్యారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో పోలీసులు పిన్నెల్లి సోదరులను ఏ6, ఏ7 నిందితులుగా చేర్చారు. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి సోదరులు తొలుత హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించగా పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా వారికి చుక్కెదురైంది. వారి పిటిషన్‌ను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం, రెండు వారాల్లోగా సంబంధిత కోర్టులో లొంగిపోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ గడువు ముగుస్తుండటంతో వారు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు.

## గ్రామ శుభ్రతకు పని చేసేవారిని జీతాలకు ఇబ్బంది పెడితే ఎట్లా

కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో నెలకొన్న సమస్యలపై పదే పదే సమీక్షలు నిర్వహించి వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తన తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగి అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అందుకే తనకు ఉద్యోగులపై సానుకూల భావన ఉందన్నారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదని అనిపించిందన్నారు. ప్రతి చిన్న ప్రమోషన్ తో ఇంట్లో పండగ వాతావరణం నెలకొంటుందని తెలిపారు. అందుకే కూటమి ప్రభుత్వంలో తాము 10 వేల ప్రమోషన్లు ఇవ్వడంలో చిత్తశుద్ధితో పనిచేశామని స్పష్టం చేశారు. జీతాల విషయంలో కొన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. పెట్టుబడులు పెట్టకుండా ఆదాయం సమకూరదన్నారు. రాజకీయాల్లో కూడా మార్పులు రావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వాస్తవమేనన్నారు. సద్దుదేశంతో మేము చేసిన పనిని మీరు ప్రజా సంక్షేమ ఫలాల రూపంలో ప్రతిఫలంగా అందించాలని ప్రమోషన్ పొందిన ఉద్యోగులకు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. ఏడాది కాలంలోనే ఎన్నో సంస్కరణ తీసుకొచ్చామని, అందులో భాగంగా పంచాయతీ రాజ్ శాఖలో పదోన్నతులు ఒకటన్నారు. గతంలో ఒకే స్థానంలో పదవీ విరమణ పొందిన స్థితులను తాము చూశామన్నారు. దాని వల్ల పని పట్ల ఉద్యోగుల్లో నిరాసక్తత ఉండేదన్నారు. అందుకే చట్టపరంగా అవకాశం ఉన్నంత వరకు సంస్కరణలు తీసుకొచ్చామన్నాని డిప్యూటీ సీఎం వివరించారు. జెడ్పీసీఓ స్థాయిలో తొలిసారి పదోన్నతిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. జిల్లా పరిషత్ సీఓ స్థాయిలో 70 శాతం మందికి పదోన్నతులు కల్పించబోతున్నట్లు ప్రకటించారు. ఇంజనీరింగ్ విభాగంలో ఐఎస్సీ స్థాయిలో కూడా పదోన్నతులు కల్పిస్తున్నామని వెల్లడించారు. పంచాయితీ రాజ్ వ్యవస్థలో క్లస్టర్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని డిప్యూటీ సీఎం తెలిపారు. 13,300ల గ్రామాలను స్వతంత్ర యూనిట్ లుగా మార్చడం జరిగిందన్నారు. నూతన విధానంలో గ్రేడ్ ల వారీగా పంచాయితీ సెక్రటరీలను నియమించామన్నారు. వారికి పంచాయత్ డెవలప్మెంట్ ఆఫీసర్లుగా పేరు పెట్టామన్నారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం కలలను సాకారం చేసేలా 10వేల జనాభా మించిన గ్రామాలను రూర్బన్ ప్రాంతాలుగా గుర్తించామని ప్రకటించారు. పాలనను సులభతరం చేయడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 77 డీడీఓ కార్యాలయాలను ఏకకాలంలో ప్రారంభించిన విషయానని గుర్తు చేశారు. ఎంపీడీఓ కార్యాలయాలను పూర్తి స్థాయిలో సిబ్బందితో కార్యాలయాలుగా మార్చామన్నారు. ఉద్యోగుల భద్రత, హక్కుల పరిరక్షణ తనకు చాలా ముఖ్యం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. మహిళా ఉద్యోగులకు వేధింపులు లేకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలిచ్చామని చెప్పారు. ఉద్యోగులపై దాడులు జరిగితే సహించేదని హెచ్చరించామన్నారు. నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ఎటువంటి సమస్య వచ్చినా తోడుగా ఉంటామని మాటిచ్చారు.

## తెలంగాణ సంపదను కొల్లగొడుతున్న చోర్ రేవంత్

'కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు రెండేళ్లు. తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న కడగండ్లకు రెండేళ్లు. రెండేళ్ల మొండిచేయి ఇది. ఒక ప్రభుత్వానికి మొదటి రెండేళ్ల సమయం అనేది అత్యంత కీలకం. ప్రభుత్వ విజన్ ఏమిటో..విధానం ఏమిటో.. అభివృద్ధి, సంక్షేమం పట్ల ఉన్న శ్రద్ధ ఏమిటో తేటతెల్లం అవుతుంది. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన సమయంలో దాదాపు సగం పూర్తయ్యింది. ఇక మిగిలింది రెండేళ్ల కాలమే. చివరి ఏడాదైతే ఎన్నికల హడావుడి, కోడ్‌తోనే సరిపోతుంది. రేవంత్ రెండేళ్ల పాలనను నిర్వచించాలంటే.. మూడేమూడు మాటలు నిస్సారం, నిష్ఫలం, నిరర్ధకం'అని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సోమవారం తెలంగాణభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో 'రెండేళ్ల కాంగ్రెస్ పాలన%-% వైఫల్యాలపై బీఆర్ఎస్ చార్జిషీట్'ను హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై పలు విమర్శలు గుప్పించారు.

ఒక్కరోజు బాగోతంగా ప్రజా దర్బార్

'సీఎం కార్యాలయంలో ప్రతిరోజూ నిర్వహిస్తామన్న ప్రజాదర్బార్ ఒక్కరోజు బాగోతమైంది. సీఎంతోపాటు మంత్రులు కూడా రావడం లేదు. ప్రగతిభవన్ ముందున్న ఇనుప గ్రిల్స్ తీసేసి షో చేసిన బిల్డప్ బాబాయ్ రేవంత్‌రెడ్డి. ప్రజాభవన్ కాంగ్రెస్ నేతల జల్సాలు, విందులు, వినోదాలకు కేరాఫ్‌గా మారింది. డిప్యూటీ సీఎం ఫ్యామిలీ సెటిల్‌మెంట్‌లు, సాయంత్రంగానా భజానాలు, సంగీత్‌లు, పెళ్లిళ్లు, రిసెప్షన్లతోని ప్రజాభవన్ ప్రీమియం భవన్‌గా, ఢిల్లీ బాసులకు గెస్ట్ హౌస్‌గా మారింది'అని హరీశ్‌రావు అన్నారు.

రెండేళ్ల పాలనలో విధ్వంసం

'రెండేళ్ల పాలనలో ప్రజాధనం కొల్లగొట్టి తమ సొంత సంపాదనపై సీఎం, మంత్రులు దృష్టి పెట్టారు. బరి తెగించి భారీ కుంభకోణాలకు పాల్పడుతున్నారు. ఇంత ప్లాన్డ్‌గా, ఇంత ఆర్గనైజ్డ్‌గా కరప్షన్ చేసిన ముఖ్యమంత్రి, మంత్రులు దేశంలో ఎక్కడ ఉండరు. కరప్షన్ కాలేజీ పెడితే తెలంగాణ కాంగ్రెస్ పాలనే సిలబస్. ఆరు గ్యారంటీలు అటకెక్కించిండు. అమలులో అట్టర్ ఫ్లాప్ అయ్యిండు. హైడ్రా పేరిట కూల్చివేతల అరాచకంతో సృష్టించాడు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీ ఆగమైపోయింది'అని అన్నారు.

కాంగ్రెస్ అసలు పేరు స్కాంగ్రెస్

'కాంగ్రెస్ పార్టీ స్కాంల వారసత్వాన్ని రేవంత్ కూడా కొనసాగిస్తున్నాడు. ఆర్ఆర్ ట్యాక్స్, భట్టి ట్యాక్స్, ఉత్తమ్ ట్యాక్స్, పొంగులేటి ట్యాక్స్, ఎనుముల బ్రదర్స్ ట్యాక్స్ పేరిట దోచుకుంటున్నారు. హైడ్రా పేరిట విలువైన భూములు కొల్లగొట్టే స్కాం.. మూసీ సుందరీకరణ పేరిట పరీవాహక భూములు బుక్కే స్కాం, 450 ఎకరాల హెచ్‌సీయూ భూములను చెరబట్టే బడా స్కాం. ఫ్యూచర్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ దందాలు చేసుకునే స్కాం. హిల్ట్‌పి పేరిట రూ.5 లక్షల కోట్ల స్కాం. రూ. 50 వేల కోట్ల పవర్ స్కాం. ఫెయిల్ అయిన వైద్య విద్యార్థులను పాస్ చేసి మెడికల్ స్కాం"అని హరీశ్‌రావు విమర్శించారు.

కేసీఆర్ పథకాలు రద్దు

'గత ప్రభుత్వాలవైనా ప్రజలకు మేలు చేసే పథకాలను కేసీఆర్ అమలు చేశారు. వైఎస్ ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను యథాతథంగా అమలు చేశారు. రేవంత్ మాత్రం వ్యక్తిగత ద్వేషంతో కేసీఆర్ తెచ్చిన పథకాలను ఆపి పేద ప్రజలకు సంక్షేమాన్ని దూరం చేస్తున్నారు. చెరిపేస్తే చెరిగిపోయేది కాదు కేసీఆర్ పేరు'అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఆత్మహత్యలు పెరిగాయి

రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత రెండేళ్లలో 822 మంది రైతులు, 48 మంది నేతన్నలు, 116 మంది గురుకుల విద్యార్థులు, 179 మంది ఆటో డ్రైవర్లు, 27 మంది రిటైర్డ్ ఉద్యోగులు, ఐదుగురు బిల్డర్లు, ఒక బీసీ ఆత్మహత్య చేసుకున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులివ్వలేదు కానీ...బడా కాంట్రాక్టర్లకు మాత్రం రూ.9000 కోట్లు విడుదల చేసిండు. కమీషన్లు దండుకునేందుకు రేవంత్ స్పెషల్ స్కీం తెచ్చాడు. యంగ్ ఇండియా స్కూళ్ల స్కాం త్వరలో బయటపెడుతాం.'అని హరీశ్‌రావు అన్నారు. 'ప్రజల సొమ్ముసువాడి సొంత ఇమేజ్ పెంచుకునేందుకు మెస్సీతో మ్యాచ్ అంటూ పీఆర్ స్టంట్‌లు వేస్తున్నావ్. హోం శాఖ నీ దగ్గరే ఉంది..పెరుగుతున్న క్రైమ్ రేట్‌కు సమాధానం చెప్పాలి. ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు నీకు దగ్గర్లోనే ఉన్నాయి'అని హెచ్చరించారు.

అందరికీ...

'ఆరు గ్యారంటీల పేరుతో ఆడబిడ్డలను రేవంత్ సర్కార్ నిలువునా మోసం చేసింది. 17శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల నోట్లో మట్టి కొట్టారు. మైనారిటీలకు ద్రోహం చేశారు. ఆటో సోదరుల కష్టాల పాలయ్యారు. రెండేళ్లలో జర్నలిస్టులకు కనీసం అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. ఒక్క ప్లాటు కూడా ఇవ్వలేదు. సాగునీటి రంగంలో చేసింది సున్నా. రెండేళ్లలో నువ్వు ఎన్ని ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇచ్చావో దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయి రేవంత్‌రెడ్డి'అని హరీశ్‌రావు అన్నారు.

## ఎఐ, క్వాంటమ్ వంటి భవిష్యత్ సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ ఎఐ, క్వాంటమ్ వంటి భవిష్యత్ సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని, తూర్పుతీరంలో భారీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందని ఆయన వివరించారు. ఇటీవల గూగుల్ సంస్థ విశాఖపట్నంలో ఎఐ హబ్, డాటా సెంటర్‌పై $15 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించిందని తెలిపారు. ఇది భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐగా ఉందని, సెమీ కండక్టర్స్, ఐటి, ఎలక్ట్రానిక్స్, డాటా సెంటర్లు ఏర్పాటు చేసే సంస్థలకు ఏపీలో అత్యుత్తమ ప్రోత్సాహకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. అమరావతి రాజధానిలో రూ.65వేలకోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని వెల్లడించారు. విమానాశ్రయాలు, పోర్టులు, లాజిస్టిక్స్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టేందుకు కెనడియన్ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిందిగా లోకేశ్ విజ్ఞప్తిచేశారు. సిఐబిసి ప్రెసిడెంట్ విక్టర్ థామస్ మాట్లాడుతూ కెనడా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఇరుదేశాల నడుమ వాణిజ్యం, పెట్టుబడులను పెంచడం, భాగస్వామ్యాలను సులభతరం చేసేందుకు వారధిగా పనిచేస్తుందని తెలిపారు. ఆర్థిక, సాంకేతికత, విద్యుత్, వ్యవసాయం తదితర రంగాల్లో మార్కెట్ లీడర్లను గుర్తించి నెట్‌వర్కింగ్ ద్వారా ప్రభుత్వాలకు సలహా ఇవ్వడంపై దృష్టి సారిస్తుందన్నారు. రెండు దేశాల మధ్య ఆర్థిక కారిడార్‌ను బలోపేతం చేయడమే దీని లక్ష్యం. ఉన్నత స్థాయి ఫోరమ్‌లు, వ్యాపార మిషన్‌లు, నిపుణులతో రౌండ్‌టేబుల్స్ సమావేశాలు నిర్వహించి ఇరుదేశాల్లో ఉన్న అవకాశాలను వివరిస్తామని చెప్పారు. ముఖ్యంగా %హవీజు%లకు భారతీయ మార్కెట్‌లో పెరుగుతున్న అవకాశాలను నావిగేట్ చేయడంలో సహకరిస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని విక్టర్ థామస్ పేర్కొన్నారు. ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కసరత్తుపై లోక్‌సభ చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ సీనియర్ ఎంపీ మనీష్ తివారీ ఈ చర్చను ప్రారంభించారు. ఆయన ఎన్నికల కమిషన్‌లో సంస్కరణలను డిమాండ్ చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ చర్చను ముందుకు తీసుకెళుతూ.. ఎన్నికల కమిషన్.. ఎన్నికలను రూపొందించేందుకు పాలక భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో కుమ్మక్కవుతున్నదంటూ తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఓటు చోరీని మించిన జాతి వ్యతిరేక చర్య మరొకటి లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడుతున్నారు. ఎలక్షన్ కమిషన్, సిబిఐ , ఈడి, ఐటి విభాగాలను బిజెపి కబ్జా చేసిందన్నారు. ఎన్నికల కమిషనర్ల సెలక్షన్ల కమిటీ నుంచి సిజెఐ ని ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో సీసీ ఫుటేజ్ ఎందుకు ఇవ్వడం లేదని చెబుతూ, ఈవీఎం వెరిఫికేషన్ కు యాక్సెస్ ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల జాబితాలో 22 సార్లు బ్రెజిల్ మహిళ ఫోటో ఉందని, దీనిపై తన ప్రశ్నలకు ఎన్నికల సంఘం జవాబులు చెప్పడం లేదన్నారు. ఎన్నికల సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని, తాను అధికారంలోకి వస్తే అన్నింటిని చక్కదిద్దుతామని రాహుల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం మాట్లాడుతూ ఇండిగో వైఫల్యం వల్ల ఆర్థిక నష్టం అత్యంత భారంగా మారిందని అన్నారు. ఇప్పటివరకు మొత్తం ఆర్థిక నష్టం ఎంతో తెలియదు. ఎన్ని టిక్కెట్లు రద్దు చేశారో తెలుస్తోంది. ఈ విషయంలో ఇతర నష్టాల సంగతేంటి? హోటల్ బుకింగ్, ఈవెంట్లు రద్దు అయ్యాయి. వీటన్నింటినీ ఎవరు భరిస్తారు? ఈ భారీ వైఫల్యం కారణంగా ప్రయాణికులు ఎంత ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొన్నారో ప్రభుత్వానికి ఏమైనా అంచనా ఉందా?" అని కార్తీ చిదంబరం ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంపీ రంజీత్ రంజన్ రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనను సమర్థించారు. పార్లమెంట్ సమావేశం జరుగుతోంది. ఆయినప్పటికీ కాలుష్యం గురించి లేదా ఎన్నికల సంస్కరణల గురించి ప్రధానమంత్రికి పెద్దగా పట్టింపు లేదు. వారు 150 ఏళ్ల నాటి వందేమాతరం గురించి మాట్లాడుతున్నారు, కానీ యువత నిరుద్యోగం గురించి ఎటువంటి ఆందోళన లేదు అని రంజీత్ రంజన్ ఎద్దేవా చేశారు. వారు ఎవరి సమస్యలను పరిష్కరిస్తున్నారు? రాహుల్ గాంధీ ఎక్కడికి వెళ్తున్నారు? అని అడుగుతున్నారు. 140 కోట్ల మంది ప్రజలను ప్రభావితం చేసే అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిందా?" అని ఆమె ప్రశ్నించారు.

## 'కూటమి నేతలు తప్పు చేసి.. వైఎస్సార్‌సీపీపై బురదజల్లుతారా?'

సమావేశంలో మాట్లాడుతూ.. ఒక ప్రణాళిక ప్రకారం వైఎస్ జగన్‌పై కూటమి దాడి చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు వైఖరితోనే తిరుమలలో అపచారాలు జరుగుతున్నాయని.. కూటమి నేతలు తప్పు చేసి వైఎస్సార్‌సీపీపై బురదజల్లుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు."వైఎస్ జగన్‌ను దెబ్బతీయడానికి తిరుమలను చంద్రబాబు వాడుకుంటున్నారు. ఎన్నికల ముందు, తరువాత తిరుమల చుట్టు రాజకీయాలు చేస్తున్నారు. లడ్డూ, పరకామణి, పట్టు వస్త్రాలు అవినీతి అంటూ జగన్‌ను టార్గెట్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. రాజకీయంగా దెబ్బ తీయడానికి స్వామివారి కూటమి నేతలు వాడుకుంటున్నారు. పదిరోజుల వైకుంఠ ఏకాదశి వద్దని చంద్రబాబు చెప్పాడు. ఇప్పుడు మళ్లీ అదే కొనసాగిస్తున్నారు. తొక్కిసలాట ఘటన జరిగినప్పుడు దీనికి కారణం వైఎస్సార్‌సీపీనే.. పదిరోజుల దర్శనం తప్పు అంటూ ప్రచారం చేశారు. లడ్డూ కేసులో ఇప్పటి వరకు రాజకీయపరమైన అరెస్టు ఒక్కటి జరగలేదు. కాని సుబ్బారెడ్డి చేశాడని అసత్య ప్రచారం చేశారు. సింహాచలం ఆలయంలో దొంగతనం చేస్తే స్టేషను బెయిల్ ఇచ్చి వదిలేశారు. 2015 నుంచి 2025 వరకు పట్టు వస్త్రాల స్కాం జరిగితే.. వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిందంటూ అసత్య ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు వెంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రతను దెబ్బతీస్తున్నాడు. రోజుకో మాట మాట్లాడటంలో పవన్ దిట్టా. బీఆర్ నాయుడు చైర్మన్ అయ్యాక ఎప్పుడూ జరగని అపచారాలు తిరుమలలో జరిగాయి" అని భూమన ధ్వజమెత్తారు. అమిత్ షా ఘాటుగా స్పందించారు. "మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదు... సభా సమావేశాలను మీరు శాసించలేరు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కల్పించుకుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా తీవ్రంగా స్పందించారు. తనకు అసెంబ్లీ, పార్లమెంటులో 30 ఏళ్ల అనుభవం ఉందని, తాను ఎప్పుడు మాట్లాడాలో మీరు నిర్దేశించలేరని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తిప్పికొట్టారు. విపక్షాలు 'ఓట్ల దొంగతనం' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల జాబితా నుంచి మరణించిన వారిని, విదేశీ పౌరులను తొలగించడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. "చట్టవిరుద్ధ వలసదారులు ఎన్నికల్లో పాల్గొనాలా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 1952 నుంచి 2004 వరకు అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే ఓటర్ల జాబితా సవరణలు జరిగాయని గుర్తుచేశారు. "జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఎవరూ దీనిని వ్యతిరేకించలేదు. మరి ఇప్పుడెందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు?" అని నిలదీశారు. నాలుగు నెలలుగా ఏకపక్ష అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తమకు మద్దతిచ్చే చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు తొలగిపోతాయనే భయంతోనే విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని అమిత్ షా విమర్శించారు. దేశంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంశాఖ అమిత్ షా కొట్టిపారేశారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన జరిగితే.. తప్పుడు మార్గాల్లో ఎన్నికల్లో నెగ్గే అవకాశం పోతుందని విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ వరుస ఓటములకు ఆ పార్టీ నాయకత్వమే తప్ప ఈవీఎంలు లేదా ఓట్ల చోరీ కారణం కాదని తేల్చిచెప్పారు. దేశంలో ఎన్నికల సంస్కరణలపై బుధవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చను అమిత్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం అక్రమ వలసదారులను ఓటర్ల జాబితాలో కొనసాగించడానికే ఎస్ఐఆర్‌ను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. ఎవరు ఎంతగా వ్యతిరేకించినా, సభ నుంచి ప్రతిపక్షాలు ఎన్నిసార్లు వాకౌట్ చేసినా సరే చొరబాటుదారులను గుర్తించడం, వారి ఓట్లను తొలగించడం, వారిని బయటకు పంపించడం తథ్యమని తేల్చిచెప్పారు.

## పోలీసులను అడ్డుపెట్టుకుని మా నేతలను నిర్బంధించారు'

ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైఎస్సార్‌సీపీ నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పిన్నెల్లిని కలవడానికి అనుమతి లేదంటూ పోలీసులు ఆంక్షలు విధించారు. పోలీసులు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా పార్టీ నేతలను హౌస్ అరెస్ట్‌లు చేస్తున్నారు. గుంటూరులో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని హౌస్ చేయడంతో పాటుగా మాచర్లకు ఎవరూ రాకుండా ఎక్కడికక్కడ బారికేడ్లను ఏర్పాటు చేశారు. కాగా, కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి నేడు మాచర్ల జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టులో లొంగిపోనున్నారు. వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నాయకులు, సోదరులైన జవ్విశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులు మే 24న హత్యకు గురయ్యారు. ఈ కేసులో అక్రమంగా పిన్నెల్లి సోదరులను ఇరికించడంతో కోర్టులో లొంగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ..'తెలుగుదేశం నాయకులు ఆధిపత్య పోరులో ఇద్దరిని మర్డర్ చేస్తే మాపైన అక్రమంగా కేసు పెట్టారు. ఈరోజు కోర్టులో మేము సరెండర్ అవుతాము. మా ఇంటికి ఎవరిని రానివ్వకుండా పోలీసులు చుట్టూ బారికేడ్లు పెట్టారు. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదు. కనీసం మా బంధువులను కూడా మా ఇంటికి పంపకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. మేము పోలీసులకు సహకరిస్తున్నాం. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్తలను మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలను హౌస్ అరెస్టు చేయటం దారుణం' అని అన్నారు. మరోవైపు.. మీడియాపైన కూడా పోలీసులు ఆంక్షలు విధించారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఇంటికి మీడియా వెళ్ళకుండా పోలీసులు అడ్డుకున్నారు. మీడియా ఆయన ఇంటికి వెళ్లడానికి వీల్లేదని పోలీసులు తెలిపారు. కాగా, ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో పోలీసులు మోహరించారు. అడుగడుగునా చెక్‌పోస్టులు పెట్టి ప్రతీ వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. మాచర్లకు బయట వ్యక్తులను ఎవరిని రానివ్వకుండా పంపించి వేస్తున్నారు. గురజాల సబ్ డివిజన్‌లో 144 సెక్షన్‌తో పాటు పోలీస్ యాక్ట్-30ని పోలీసులు అమలు చేస్తున్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వానికి ప్రజలిచ్చిన మెమోలే ఈ కోటి సంతకాలని.. ప్రజల నిర్ణయాలను గౌరవించకుండా నియంతలా ముందుకెళితే కూటమి ప్రభుత్వం పతనం కావడం ఖాయమని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా మూర?ంగా వ్యవహరిస్తే ఆ నిర్ణయమే ఈ ప్రభుత్వానికి మరణశాసనంగా మారుతుందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రెండు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో వైయస్సార్‌సీపీ నిర్వహించిన ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని, యువత, ఉద్యోగులు, మేధావులు, వివిధ రంగాల నిపుణులు స్వచ్ఛందంగా తరలివచ్చి కోటి సంతకాల సేకరణలో భాగస్వాములయ్యారని విడదల రజని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో సూదికి దూదికి కూడా కరువొచ్చిందని, అంబులెన్సులు మూతబడ్డాయని, ఆరోగ్యశ్రీ నిర్వీర్యం అయిపోయిందని ఆమె మండిపడ్డారు. చివరికి మంత్రి సైతం ఈ విషయాన్ని అంగీకరించారని వెల్లడించారు.

# వేలేరుపాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమానికి ఉత్సాహభరిత హాజరు.

**– ప్రతి ఫిర్యాదుకు తక్షణ పరిష్కారం**

**–పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.**

వేలేరుపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ' జనవాణి ' కార్యక్రమం జనసందోహంతో కిక్కిరిసింది. మండల వ్యాప్తంగా వచ్చిన సమస్యలను ప్రత్యక్ష వేదికపై స్వీకరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ప్రతి ఫిర్యాదుదారుని వ్యక్తిగతంగా కలుసుకుని వినిపించిన సమస్యలకు తక్షణ పరిష్కారం చేపట్టనున్నట్లు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"ప్రజల సమస్యలను నేరుగా వినడం, వాటిని వెంటనే పరిష్కార దిశగా తీసుకెళ్లడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ప్రతి అభ్యర్ధనను నమోదు చేసి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించాం" అని తెలిపారు. జనవాణి కార్యక్రమం నిర్వహణపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ,"సమస్యను వినిపించడానికి ఇక కార్యాలయాలు తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రజలకు అందుబాటులోకి వచ్చి పరిష్కార మార్గం చూపుతున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారి సేవలు ప్రశంసనీయం" అంటూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ గణేసుల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, పోడియం తులసి, సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వల క్రాంతి కుమార్, రాయల రవికుమార్, మంచర్ల సమ్మయ్య, సోడే కళ్యాణ్, టీం లోకేష్ అధ్యక్షులు బుడిపుటీ సురేష్, సావిలి ఆనందరావు, టిడిపి సీనియర్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, యాళ్ల శంకరం, కొర్రి కౌశిక్, బిజెపి ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి, వివిధ శాఖల అధికారులు, %ూ%4 టీమ్, కోటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఎన్నిక టీడీపీ శ్రేణుల్లో సంబరాలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 11,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**

ఎర్పేడు మండలంలో రాజకీయ సమీకరణాలు ఉత్కంఠభరితంగా మారిన సందర్భంలో, టీడీపీకి భారీ ఆశాభావాన్ని కలిగించే విధంగా ఎంపీపీ పదవి కైవసం అయ్యింది. పంగూరు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మమ్మ గారు ఏకగ్రీవంగా ఎంపీపీగా ఎన్నికై రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా నిలిచారు.

ఈ ఎన్నికల నేపథ్యంలో వైసీపీకి పెద్ద ఎదురుదెబ్బగా, మొత్తం 9 మంది వైసీపీ ఎంపీటీసీలు టీడీపీ తీర్థం పుచ్చుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వీరిని స్వయంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. గత ప్రభుత్వంలో జరిగిన రాజకీయ కల్లోలం, అల్లర్లు, అభ్యంతరకర సంఘటనలతో పోల్చితే ఈసారి ప్రజాస్వామ్యబద్ధంగా, సామరస్య వాతావరణంలో, ఎటువంటి గందరగోళం లేకుండా మొత్తం తొమ్మిది మంది ఎంపీటీసీలు ఏకగ్రీవ నిర్ణయంతో ఆదిలక్ష్మమ్మను ఎంపీపీగా ఎన్నుకోవడం విశేషం. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఏర్పేడు టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజు



నాయుడు, సీనియర్ నాయకులు పేరం ధనం జయులు నాయుడు, చెంచయ్య నాయుడు, శివశంకరరెడ్డి, పాపిరెడ్డి, నైనూరు పున్నారావు, %ూాజూ% ఛైర్మన్ మహేష్ రెడ్డి, అలాగే క్రిష్ణవేణి, రాఘవేంద్ర, శివాజీ రెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు, బాబు నాయుడు, గిరి నాయుడు, రవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో జనసేన బలోపేతానికి వేగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో నవీన్ కుమార్ భేటీ

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రాము ని శ్రీకాళహస్తి జనసేన నాయకులు పసుపులేటి నవీన్ కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, పార్టీలోకి జరుగుతున్న చేరికలు వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలియజేశాయి. నవీన్ కుమార్ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రస్తుత



పార్టీ పరిస్థితులను వివరించగా, పార్టీని గ్రామస్థాయిలో బలపడేలా తీసుకోవాల్సిన చర్యలపై తాళ్లూరి రాము సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. ఆయన మాట్లాడుతూ, త్వరలో శ్రీ కాళహస్తి నియోజకవర్గానికి చీఫ్ టీమ్ రానుందని, లోకల్ బాడీ ఎన్నికల దృష్ట్యా స్థానిక సమస్యలు, నాయకుల గ్రౌండ్ స్ట్రెంత్, రాజకీయ పరిస్థితులకు సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధం చేయడం అత్యవసరమని సూచించారు. అదనంగా, జిల్లాలో పార్టీ ఆఫీసు ఏర్పాటు పై కూడా పార్టీ వేగంగా చర్యలు తీసుకుంటుందని, ఇందుకు సంబంధించి లోతైన గ్రౌండ్ రిపోర్ట్ అవసరమని పేర్కొన్నారు. తదుపరి మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో పసుపులేటి నవీన్ కుమార్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు పిడుగు హరిప్రసాద్ ని, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కే.కే. ని కూడా మర్యాదపూర్వకంగా కలిసి వివిధ కీలక అంశాలపై చర్చించారు.

## జనసేన పార్టీ కార్యాలయం వేలేరుపాడు బాధితుని సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ..





వేలేరుపాడు:మండలంలో తాటుకూరు గొమ్ము గ్రామానికి చెందిన కోడూరి నరసింహారావు అనే వ్యక్తి కి అనారోగ్య రీత్యా హాస్పిటలు ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు పెట్టుకోడం జరిగింది. అతనికి 67611 రూపాయలు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో నుండి వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ కు పంపించడం జరిగింది. గురువారం నాడు కోడూరి నరసింహారావు కు చెక్కును ఆదినారాయణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ పెద్ద అనారోగ్య పాలయితే ఆ కుటుంబం మొత్తం కలత చెందుతుందని అన్నారు. అదేవిధంగా మండలంలో సీఎం రిలీఫ్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ సిఎం ఆర్ ఎఫ్ రావడం జరుగుతుంది అని అన్నారు. తనకు ప్రభుత్వం నుండి సీఎం ఆర్ ఎఫ్ వచ్చినందుకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు కోడూరి నరసింహారావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి కొవ్వల క్రాంతి కుమార్ జనసేన నాయకులు దేవిరెడ్డి సుధాకర్ ములిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలతో పేట బ్రదర్స్ 70వ వారపు అన్నదాన కార్యక్రమం



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద, పవన్ కళ్యాణ్ ఆశయాలను విస్తరించడం లక్ష్యంగా పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 70వ వారంగా శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. జనసేన ప్రజాసేవ లక్ష్యంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహణలో పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మహేష్, భాను ప్రకాష్, నవీన్, ప్రదీప్ కుమార్, పసల సురేష్, లక్ష్మణ్, మహర్షి, మనీ, పసల ఎలిసా, కళ్లిపూడి వెంకటేష్, రాజా, చందు, సాయి తదితరులు సేవలు అందించారు.

వీర మహిళలు పేట శారద, నారాయణ గాయత్రి, బత్తెమ్మ, పద్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొని తమ సేవా భావాన్ని ప్రదర్శించారు. పవన్ కళ్యాణ్ ప్రజాసేవ కు అనుగుణంగా కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమం స్థానికస్థాయిలో మంచి స్పందనను పొందుతోంది.

## కుక్కునూరు మండల నాయకులూ నూ మాజీ పార్లమెంట్ మెంబర్ MP కోటగిరి శ్రీధర్





రావు వినోద్ గారి ఇంటి వద్ద మండల నాయకులనూ. మరియు కన్వినర్ తాండ్ర రాజేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసారు..అనంతరం నాయకులతో కూర్చొని రాజకీయాల గురించి చర్చించి, వచ్చే 2029 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్యంగా పనిచేయాలని అందరికి అండగా ఉంటానని చూసించారు..ఈమధ్య కుక్కునూరులో జరుగుతున్న సంఘటలను పరిసిలిస్తున్నాను అని, ఏ కార్యకర్తకు అన్యాయం జరిగిన సహించేది లేదు అని అన్నారు..

## సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలి - ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



- ఉపాధ్యాయుల ఆందోళనను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ఏలూరు ఎంపీ.
- 2010 ఆగస్టుకి ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి.
- విద్యా హక్కు చట్టానికి సవరణలు చేయాలన్న ఎంపీ.
- ఇటీవల ఎంపీని కలిసి సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరిన ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు.
- హామీ ఇచ్చిన ప్రకారం లోక్ సభలో 377 నిబంధన కింద టీచర్ల సమస్య ప్రస్తావించిన ఎంపీ.

ఏలూరు/ఢిల్లీ, డిసెంబర్ 11: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులందరూ ఉపాధ్యాయ అర్హత పరీక్ష లో ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నుంచి 2010 ఆగస్టు నాటికి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాల్సిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా గురువారం లోక్ సభలో 377 నిబంధన కింద టీచర్ల సమస్యను ఏలూరు ఎంపీ లేవనెత్తారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్ల లోపు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) లో ఉత్తీర్ణులు కావాలని ఇటీ

# ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభించిన బొజ్జల రిషితా రెడ్డి



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 11, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**


శ్రీకాళహస్తి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు ప్రధాన అతిథిగా హాజరైన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి టోర్నమెంట్‌ను ప్రారంభించి, విద్యార్థులను ఉత్సాహపరిచారు. కిక్ ఆఫ్‌తో పోటీకి శ్రీకారం చుట్టిన ఆమె, క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యానికి, జట్టు భావన పెంపొందించడానికి కీలకమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జాన్వీ మినీ స్కర్ట్‌తో గుండె జారి గల్లంతు..!



జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి సంవత్సరాలు గడుస్తోంది. ఇప్పటి వరకు ఆమె నటించిన ఏ ఒక్క సినిమా కమర్షియల్‌గా భారీ విజయాన్ని సొంతం చేసుకోలేదు. వందల కోట్ల వసూళ్లు సాధించిన సినిమాలు కూడా లేవు. హిందీలో ఈమె చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడుతూనే ఉన్నాయి. ఇటీవల కూడా ఈమె నటించిన హోమ్ బౌండ్ సినిమా సైతం ఆశించిన స్థాయిలో అలరించలేదు. సాధారణంగా హీరోయిన్స్ వరుస సినిమాలతో ఫ్లాప్ ను చవిచూస్తే కెరీర్ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. జాన్వీ కపూర్ మాత్రం ఇన్నాళ్లుగా ఫ్లాప్స్ పడుతున్నా కెరీర్‌లో ముందుకు సాగుతూనే ఉంది. బాలీవుడ్‌లో ఏడాదికి కనీసం ఒకటి రెండు సినిమాల చొప్పున విడుదల చేస్తూ వస్తుంది. ఇదే సమయంలో టాలీవుడ్‌లో దేవర సినిమాలో నటించింది, ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా వెంటనే పెద్ది సినిమాలోనూ ఎంపిక అయింది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆ సినిమాలో జాన్వీ నటించడం చాలా స్పెషల్‌గా చెప్పుకోవచ్చు. శ్రీదేవి నట వారసురాలిగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ తనకంటూ ప్రత్యేక గుర్తింపు, గౌరవం దక్కించుకోవడం ద్వారా జాన్వీ కపూర్ ఇండస్ట్రీలో ఉండగలుగుతుంది. సినిమాలు హిట్ కాకున్నా జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో షేర్ చేసే అందమైన ఫోటోలు, వీడియోల కారణంగా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తద్వార జాన్వీ కపూర్ కు ఎప్పటికప్పుడు ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఇండస్ట్రీలో చాలా మంది నటన ప్రతిభ, అదృష్టం, సినిమాలు హిట్ కావడం వల్ల వరుస సినిమాలు చేస్తున్నారు. కానీ జాన్వీ కపూర్ మాత్రం సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా పాపులారిటీ దక్కించుకుని సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతుంది. ఈ విషయాన్ని ఆమె ఫ్యాన్స్ కూడా చాలా మంది ఒప్పుకుంటారు. జాన్వీ కపూర్ హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంది. తాజాగా జాన్వీ కపూర్ మరో వీడియో నెట్టింట వైరల్ అయింది. తాజాగా ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో జాన్వీ కపూర్ ఇలా పొట్టి డ్రెస్‌లో కనిపించింది. వైట్ కలర్ టీ షర్ట్ ధరించి, నడుము కొంత కనిపించే విధంగా చేసి, ఆరెంజ్ కలర్ మినీ స్కర్ట్ ధరించింది. విభిన్నమైన ఆ మినీ స్కర్ట్ వద్ద సన్నని వడ్డానంను సైతం పెట్టడంతో జాన్వీ కపూర్ చూపు తిప్పనివ్వడం లేదు. జాన్వీ కపూర్ ఇంత అందంగా ఉండటం వల్లే ఆమెకు వరుస ఆఫర్లు వస్తున్నాయి అంటున్నారు. ఇప్పటికే జాన్వీ కపూర్ తన అందంతో స్టార్ హీరోయిన్స్‌కి పోటీగా నిలిచింది. ఇప్పుడు ఆమె మరింత అందంగా కనిపిస్తుందని, సినిమాల్లో హిట్స్ పడితే ముందు ముందు బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్స్ లో ముందు వరుసలో నిలిచినా ఆశ్చర్యం లేదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ప్రస్తుతం జాన్వీ కపూర్ పరమ్ సుందరి సినిమా ప్రమోషన్‌లో బిజీగా ఉంది. గత రెండు మూడు వారాలుగా పరమ్ సుందరి కోసం జాన్వీ కపూర్ ఎక్కని గడప లేదు, తొక్కని గడప లేదు అన్నట్లుగా ప్రమోషన్ చేస్తుంది. సిద్దార్థ్ మల్హోత్ర హీరోగా నటించిన పరమ్ సుందరి సినిమాకు ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. పరమ్ సుందరి సినిమాలో ఉన్న భీగీ సారి పాట తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టి అటు మళ్లింది. యూట్యూబ్ ను షేక్ చేసిన ఆ పాట వెండి తెరపై చూస్తామా అని ప్రేక్షకులు అనుమానం వ్యక్తం చేశారు. తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాలో ఆ పాట ఉందని తేలింది. ఆ పాట కారణంగా యూ/ఎ సర్టిఫికెట్‌ను ఇవ్వడం జరిగింది. ఆ పాట ఉంటే ఖచ్చితంగా మంచి ఓపెనింగ్స్ వస్తాయని అంతా విశ్వసిస్తున్నారు.

## ఫాంటసీ అడ్వేంచర్ లో కంప్లీట్ ప్యాకేజీ



హనుమాన్ సినిమా బ్లాక్ బస్టర్ తర్వాత యంగ్ హీరో తేజ సజ్జ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ సినిమా మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. హనుమాన్ సినిమా బ్లాక్ బస్టర్ తర్వాత యంగ్ హీరో తేజ సజ్జ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ సినిమా మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమా ట్రైలర్ ను మేకర్స్ ఇవాళ రిలీజ్ చేశారు. విజువల్ వండర్స్, యాక్షన్ సీన్స్ తో ఉన్న ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ సినిమా సెప్టెంబర్ 12న విడుదల కానుంది. అయితే వరుస రెండు సినిమాలు పాన్ఇండియా రేంజ్ లో సినిమాలు చేయడంతో తేజను పాన్ఇండియా స్టార్ అని పిలుస్తున్నారు. దీనిపై తేజ స్పందించాడు. నన్ను పాన్ఇండియా హీరో అని పిలుస్తున్నారు. కానీ నేను దానిని అలా చూడను. నేను ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల కోసం సినిమాలు తీస్తున్నాను. నా సినిమాలు పాన్ఇండియా లెవెల్ లో ఆడితే సంతోషమే. అంతకుమించి నాకు సంతోషాన్నిచ్చేది ఏదీ లేదు. హనుమాన్ సినిమా విడుదలకు ముందే మిరాయ్ సినిమాకి కమిట్ అయిన తేజ, ఈరోజు కూడా ఈ సినిమా చేయాలని ఎంచుకుంటానని, ఇది గొప్ప ప్రాజెక్ట్ అని అన్నాడు. భవిష్యత్తులో దర్శకుడు కార్తీక్ తో మళ్ళీ కలిసి పని చేయాలనుకుంటున్నట్లు వ్యక్తం చేశాడు. అలాగే తేజ తన నిర్మాత విశ్వ ప్రసాద్, సహనటులు మనోజ్ మంచు, శ్రియ శరణ్, జగపతి బాబులను కూడా ప్రశంసించారు. ఇందులో అశోకం వంటి అంశాలు, రహస్యాలతో నిండిన పుస్తకాలు, వాటిని రక్షించడానికి హీరో చేసిన సాహసోపేత జర్నీ మరెన్నో ఉన్నాయి. ఒక కొడుకు తన తల్లి కోరికను నెరవేర్చడానికి ఎంత దూరం వెళ్తాడు అనేది సినిమా స్టోరీ. అలాగే మిరాయ్ అనేది ఫాంటసీ, యాక్షన్, సాహసం, భావోద్వేగం, ఎలివేషన్, భక్తి అంశాలతో కూడిన పూర్తి ఎంటర్టైన్ మెంట్ ప్యాకేజీ అని అన్నాడు. అయితే సినిమా సెప్టెంబర్ 05న రిలీజ్ కావాల్సి ఉంది. అయితే సినిమా 12కు వాయిదా పడింది. టీజర్ తోనే హైప్ క్రియేట్ అయ్యింది. ఈసినిమా ఇంకా ట్రైలర్ తో మరింత అంచనాలు పెంచేసింది. ఇందులో స్టార్ హీరో మంచు మనోజ్ విలన్ గా కనిపించనున్నారు. ఆయన రోల్ కూడా మంచి స్కోప్ ఉన్నట్లే కనిపిస్తుంది. సీనియర్ నటులు శ్రియా శరణ్, జగపతి బాబు కూడా ఆయా పాత్రల్లో కనిపించనున్నారు.

## అయ్యప్ప మాలలో చరణ్ షూటింగ్ ఇదే తొలిసారా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అయ్యప్ప స్వామికి గొప్ప భక్తుడు. ఏటా అయ్యప్ప మాల వేయడం పరిపాటే. ఏడాదిలో రెండుసార్లు అయినా మాల వేస్తుంటారు. అంతకు ముందు చిరంజీవి కూడా ఇలాగే అయ్యప్ప మాల ధరించేవారు. ఇప్పుడు ఆయన స్థానంలో చరణ్ ఎక్కువగా మాలలో కనిపిస్తున్నారు. ఎంతో నియమ నిష్టలతో చరణ్ అయ్య దీక్ష చేస్తుంటారు. మాలలో ఉన్నంత కాలం దేవుడిపై మనసు లగ్నం చేయడం అన్నది ఎంతో అద్భుతంగా ఉటుందన్నది? చరణ్ అభిప్రాయం.తన షెడ్యూల్ ఎంత బిజీగా ఉన్నా? ఏడాదిలో రెండు సార్లు మాల ధరిస్తుంటారు. ఓసారి మాత్రం తప్ప కుండా కేరళలోనే మాల విసర్జన చేస్తుంటారు. మరోసారి తనకు అందుబాటులో ఉన్న దేవాలయంలో మాల విసర్జన చేస్తుంటారు. ప్రస్తుతం చరణ్ మాలలో ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే మాలలో ఉన్న ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. -పెద్ది- షూటింగ్ ముమ్మరంగా జరుగుతోన్న సమయంలో చరణ్ మాలలో కనిపించడం కాస్త షాకింగ్ అనిపించినా? తప్పని దీక్ష కాబట్టి అడ్జస్ట్ అవ్వాల్సిందే.అయితే ఓ సినిమా షూటింగ్ దశలో ఉండగా మాల వేడయం అన్నది ఇదే తొలిసారి అని అభిమానులు అంటున్నారు. చరణ్ గతంలోనూ చాలాసార్లు మాల వేసారు. కానీ సినిమాలు రిలీజ్ అనంతరమో...కొత్త ప్రాజెక్ట్ లు మొదలవుతాయి అన్నప్పుడో? లేక చరణ్ అవసరం లేకుండా టీమ్ ఉన్న సందర్భంలో తప్ప! ఇలా షూటింగ్ జరుగుతోన్న సమయంలో మాల వేయలేదన్నది అభిమానుల మాటగా తెరపైకి వస్తోంది. ప్రస్తుతం పెద్ది షూటింగ్ మళ్లీ మైసూర్ లో ప్లాన్ చేస్తున్నారు. అక్కడ నెల రోజుల పాటు షూటింగ్ జరగనుంది.అంతకుముందు ఓ సాంగ్ కూడా అక్కడే చిత్రీకరించనున్నారు. చరణ్ మాలలో ఉన్న షూటింగ్ పాల్గొనడానికి రెడీ అవుతున్నారుట. దీంతో మాలలో షూట్ కి హాజరవ్వడం చరణ్ కి కూడా కొత్త అనుభవమే. అక్కడి షెడ్యూల్ అనంతరం హైదరాబాద్ లో కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. తొలి షెడ్యూల్ మైసూర్ లోనే ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఆ షెడ్యూల్ కి సంబంధించిన కంటున్యూషన్ సన్నివేశాలే త్వరలో చిత్రీకరించనున్నారని తెలిసింది. పెద్ది విజయం రామ్ చరణ్‌కి కీలకం. -ఆర్ ఆర్ ఆర్ విజయం తర్వాత భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన గేమ్ ఛేంజర్ ఫ్లాప్ తో తీవ్ర విమర్శలు ఎదుర్కున్నారు. ఆ లెక్కలు సరి చేయాలంటే పెద్ది రూపంలో విజయం తప్పనిసరి. ఈప్రాజెక్ట్ పై రామ్ చరణ్ చాలా ఆశలు పెట్టుకున్నారు.

## నయనతారలా స్వీటీ మారిపోతుందా?



లేడీ సూపర్ స్టార్ నయనతార సినిమా ప్రచారానికి హాజరు కాదన్న సంగతి తెలిసిందే. సినిమాలో తన పోర్షన్ షూటింగ్ పూర్తి చేయడం వరకే. ఆ తర్వాత సినిమాకు సంబంధించి ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనదు. కనీసం సోషల్ మీడియాలో కూడా తాను నటించిన సినిమా గురించి ట్వీట్ కూడా వేయదు. ప్రచారం కోసం అదనంగా పారితోషికం చెల్లిస్తామన్నా? అందుకు అంగీకరించదు. ఎన్నికోట్లు ఇచ్చినా ప్రచారానికి మాత్రం నో చెబుతుంది. అది ఎంత పెద్దస్టార్ సినిమా అయినా..ఎన్ని కోట్ల బడ్జెట్ చిత్రమైనా సరే నయన్ నుంచి నో అనే సమాధానం వస్తుంది.మరి ఇదే రూట్ లో స్వీట్ అనుష్క కూడా ప్రయాణం మొదలు పెడుతోందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. అనుష్క ప్రధాన పాత్రలో ఘాటీ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే నెలలోనే రిలీజ్ కు రెడీ అవుతుంది. రిలీజ్ కి ఇంకా పది రోజులే సమయం ఉంది. కానీ ఈ సినిమా ప్రచారంలో అనుష్క ఎక్కడా కనిపించలేదు. నిర్మాతలు....ఇతర నటీనటులు ప్రచారం చేసుకోవడం తప్ప స్వీటీ అడ్రస్ మాత్రం లేదు. ఎందుకిలా అంటే? అదంతా తన వ్యక్తిగత ఇష్టంగానే నిర్మాత చెప్పుకొచ్చారు.ప్రచార పరంగా తనను ఎంత మాత్రం ఇబ్బంది పెట్టలేదని..ప్రచారానికి రాను అన్న విషయాన్ని అనుష్క తమకు ముందే చెప్పిందని తెలిపారు. అందుకు అంగీకరించే తాము సినిమా చేసినట్లు నిర్మాత మాటల్ని బట్టి క్లారిటీ వస్తుంది. సాధారణంగా అనుష్క ఎలాంటి సినిమా చేసినా ఆ సినిమా ప్రచారంలో ముందుం టంది. అందులోనూ క్రిష్ సినిమా అంటే ఇంకా చనువుగా మూవ్ అవుతుంది. కానీ 'ఘాటీ' విషయంలో మాత్రం డిస్టెన్స్ మెయింటెన్ చేస్తుంది. మరి ఈ గ్యాప్ అన్నది -ఘాటీ- కోసమేనా? లేక ప్రతీ సినిమా విషయంలో ఇదే రూల్ వర్తిస్తుందా? అన్నది స్వీటీ నుంచి క్లారిటీ రావాలి.'ఘాటీ' ప్రచారం లో అనుష్క కనిపించకపోయే సరికి ఈమె కూడా నయన తారలా నిర్ణయాలు తీసుకుంటుందా? అంటూ సోషల్ మీడియాలో కొత్త ప్రచారం ఊపందుకుంది. ఇం కొంత మంది వ్యక్తిగత కారణాలుగా ప్రచారానికి హాజరు కాలేదని...కేవలం ఈ సినిమా ప్రచారానికే దూరంగా ఉంటుందని అంటున్నారు. మరి ఏది నిజం? ఎవరు నిజం అన్నది? స్వీటీ బయటకు వస్తే గానీ క్లారిటీ రాదు. ప్రస్తుతం అనుష్క ఘాటీతో పాటు, మాలీవుడ్ లో కూడా ఓ చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే.


## డ్యూడ్ అంటున్న ప్రదీప్ రంగనాథన్.. ఫస్ట్ సాంగ్ రిలీజ్!




ప్రముఖ కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ ఇప్పుడు హీరోగా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రముఖ కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ ఇప్పుడు హీరోగా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ పోలికలతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈయన. ఇప్పుడు ఆయన లాగే ప్రేక్షకుల మన్ననలు అందుకుంటూ ఇండస్ట్రీలో నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి ఈయన తాజాగా నటిస్తున్న మరో కొత్త చిత్రం డ్యూడ్. ప్రముఖ టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ప్రేమలు' సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకున్న మమితా బైజు ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది.డ్యూడ్ మూవీ నుండి ఫస్ట్ సాంగ్ రిలీజ్.. కీర్తి స్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి.. సాయి అభ్యంకర్ సంగీత దర్శకుడిగా పనిచేస్తున్నారు. స్వీయ సంగీత దర్శకత్వంలో సాయి అభ్యంకర్ పాడిన "భూమ్ భూమ్" వీడియో సాంగ్ ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ పాటకు సానపాటి భరద్వాజ్ పాత్రుడు సాహిత్యం అందించారు. దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలోనే ఫస్ట్ సాంగ్ రిలీజ్ చేశారు. కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో ఈ సాంగ్ చిత్రీకరించినట్లు తెలుస్తోంది. డ్యూడ్ సినిమా విశేషాలు.. డ్యూడ్ సినిమా విషయానికి వస్తే.. రొమాంటిక్ యాక్షన్ కామెడీ చిత్రంగా రాబోతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ , మమితా బైజు ప్రధాన పాత్రలో వస్తున్న ఈ సినిమాలో వీరితోపాటు ఆర్.శరత్ కుమార్, హృదు హరూన్ , రోహిణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇకపోతే కీర్తి స్వరన్ తొలి దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం మైత్రి మూవీ మేకర్స్ వారికి రెండవ తమిళ నిర్మాణం కావడం గమనార్హం. ఇదిలా ఉండగా ఈ సినిమా దీపావళి సందర్భంగా రానున్న బైసన్ మూవీతో పోటీ పడబోతోంది. అటు తమిల్ తో పాటు తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది. అటు ఈ సినిమా తమిళ్ హక్కులను రోమియో పిక్చర్స్ సొంతం చేసుకోగా.. ఓవర్సీస్ హక్కులను ప్రత్యంగిరా సినిమాస్ వారు దక్కించుకున్నారు. థియేటర్ రన్ పూర్తయిన తర్వాత ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సుమారుగా రూ.25 కోట్లకు ఈ సినిమా ఓటీటీ హక్కులను కొనుగోలు చేసింది. అటు శాటిలైట్ హక్కులను జీ తమిళ్ సొంతం చేసుకున్నట్లు సమాచారం. ప్రదీప్ రంగనాథన్ సినిమాలు.. ప్రదీప్ రంగనాథన్ విషయానికి వస్తే.. నటుడిగా, దర్శకుడిగా, యూట్యూబర్ గా, నిర్మాతగా కూడా పేరు సొంతం చేసుకున్న ప్రదీప్ రంగనాథన్.. 2019లో వచ్చిన కోమాలి సినిమాతో దర్శకుడిగా సినీ రంగ ప్రవేశం చేశారు. 2022లో లవ్ టు డే సినిమాతో నటుడిగా అరంగేట్రం చేశారు. ఆ తర్వాత వచ్చిన డ్రాగన్ సినిమా కూడా మంచి విజయం అందుకుంది.

## రాజా సాబ్ మీదే ఆ ఇద్దరి హెూప్స్..?

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్ గా నటించింది. రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమాను మారుతి చాలా పెద్ద ప్లానింగ్ తోనే చేస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్ గా నటించింది. సినిమా టీజర్ లోనే ఈ ఇద్దరి పాత్రలను ఇంట్రడ్యూస్ చేశాడు మారుతి. సో తప్పకుండా ఈ ఇద్దరికి సినిమాలో మంచి రోల్స్ పడినట్టు ఉన్నాయి. రెబల్ స్టార్ ప్రభాస్ తో ఛాన్స్ కాబట్టి కచ్చితంగా ఈ ఇద్దరికి మంచి ఛాన్స్ ఉంటుంది. ప్యాకేజీ రాజా సాబ్ తోనే అమ్మడు హిట్ టార్గెట్.. ఐతే నిధి అగర్వాల్ విషయానికి వస్తే ఈమధ్యనే హరి హర వీరమల్లు సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో తన రోల్ లెంగ్త్ ఎలా ఉన్నా ఉన్నంతలో ఓకే అనిపించింది. ఐతే రాజా సాబ్ తోనే అమ్మడు హిట్ టార్గెట్ పెట్టుకుంది. హరి హర వీరమల్లు ప్రమోషన్స్ టైం లో నిధి చాలా కష్టపడింది. మరి ప్రభాస్ రాజా సాబ్ కోసం కూడా అదే తరహాలో ప్రమోషన్స్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. ఐతే ప్రభాస్ రాజా సాబ్ తో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తుంది అమ్మడు. ఇక మలయాళ భామ మాళవిక మోహనన్ ని చూస్తే.. ఇప్పటికే తమిళ్, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తుంది అమ్మడు. ఐతే తెలుగులో తనకు ఇదే తొలి సినిమా.. ఈ సినిమాతో అమ్మడు తెలుగు ఆడియన్స్ ని మెప్పించాలని చూస్తుంది. సినిమాలే కాదు ఫోటో షూట్స్ తో కూడా మెప్పిస్తున్న మాళవిక మోహనన్ రాజా సాబ్ హిట్ పడితే మాత్రం తెలుగులో మరిన్ని ఛాన్స్ లు రాబట్టుకుంటుంది. మ్యూజిక్ కూడా సంథింగ్ స్పెషల్.. నిధి అగర్వాల్, మాళవిక ఈ ఇద్దరు కూడా రాజా సాబ్ తో తమ లక్ టెస్ట్ చేసుకోవాలని చూస్తున్నారు. ఈ ఇద్దరు అందాల భామలు కూడా ఈ సినిమా మీదే హెూప్స్ పెట్టుకున్నారు. మరి మారుతి ఈ ఇద్దరిని ఎలా ప్లాన్ చేశాడో చూడాలి. రాజా సాబ్ సినిమా నిన్నటిదాకా డిసెంబర్ 5కి రిలీజ్ అని చెప్పగా లేటెస్ట్ గా సినిమాను సంక్రాంతి బరిలో దించుతున్నట్టు అనౌన్స్ చేశారు మేకర్స్. రాజా సాబ్ సినిమాకు థమన్ ఇస్తున్న మ్యూజిక్ కూడా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుంది. తప్పకుండా ఈ మూవీపై థమన్ కూడా తన మార్క్ సెట్ చేస్తాడని చెప్పొచ్చు. రాజా సాబ్ సినిమా 2026 సంక్రాంతికి మెగాస్టార్ మన శంకర వరప్రసాద్ తో పాటుగా మరో రెండు సినిమాలతో పోటీ పడుతుంది.




**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.